Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 15 పేజీలు 8 వెల : 5 మంగళవారం 01 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-

బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి




- అమెరికా సిలికాన్ వ్యాలీ లాగే మన క్వాంటమ్ వ్యాలీ
- ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలి
- వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే ప్రభుత్వ సర్వీసులు సేవలు
- గ్రీన్ ఎనర్జీలో ఏపీ చాలా బలంగా ఉంది
- ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా హైదరాబాద్
- ఏపి సిఎం చంద్రబాబు నాయుడు



విజయవాడ: క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. 1990లలో ఇంటర్నెట్ వల్ల ప్రపంచం ఓ గ్లోబల్ విలేజ్‌గా మారిందని ఉద్ఘాటించారు. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలని సూచించారు. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని వెల్లడించారు. క్వాంటమ్ వ్యాలీపై విజయవాడలోని ఓ హోటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 1995 టెక్నాలజీ రివెల్యూషన్‌ను ఇండియా పొందింది.. దానిలో తన పాత్ర కూడా ఉందని గుర్తుచేసుకున్నారు సీఎం చంద్రబాబు. ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయని.. శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ ఇక్కడే ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ఏపీ గ్రీన్ ఎనర్జీలో చాలా బలంగా ఉందని చెప్పారు. 1989లో కుప్పం నుంచి పోటీచేస్తూ ఒక పబ్లిక్ మీటింగ్‌లో తాను ఎలక్ట్రానిక్ ఎక్స్చేంజ్ తెస్తానని చెప్పానని.. అయితే ఆ విషయంతో తన ప్రత్యర్థులు తప్పుపట్టారని

మిగతా 2లో

# విధేయతకే బిజెపి పెద్దపీట

**తెలుగు రాష్ట్రాల్లో అధ్యక్షుల ఎన్నికలో ఇదే సూత్రం**

**తండ్రి తరవాత పార్టీ బాధ్యతలు చేపట్టబోతున్న మాధవ్**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో, పార్టీ విధేయులకు బీజేపీ పెద్దపీట వేస్తోందని మరోసారి రుజువైంది.. దశాబ్దాలు తరబడి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు కట్టబెట్టుతోంది. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల అధ్యక్షులను ఎంపిక చేసింది. రాష్ట్ర నేతలు ఒకటి తలిస్తే.. హైకమాండ్ మరొకటి చేస్తోంది. ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణ అధ్యక్షుల ఎంపికలో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. సీనియర్లు, ఆశావహులకు షాకిస్తూ.. కొత్త అధ్యక్షులను ఎంపిక చేసింది. ఇక్కడ మాధవ్, తెలంగాణలో రాంచంద్రరావులు ఇద్దరూ ఆదినుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. వివిధ హోదాల్లో పార్టీకి సేవలు అందించారు. మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తండ్రి చలపతిరావు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. ఇప్పుడు మాధవ్ అధ్యక్ష బాధ్యతలు చేపడితే.. తండ్రీ కొడుకులిద్దరూ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసినట్లవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇదో రికార్డు. మాధవ్ తండ్రి చలపతిరావు.. కాషాయ పార్టీకి తొలితరం నాయకుల్లో ఒకరు. ఆయన ఎమ్మెల్సీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఉన్న బీజేపీ సీనియర్ నేతలకు చలపతిరావు గురువులాంటి వారు. పీవీఎన్ మాధవ్ పూర్తి పేరు పోకల వంశీ నాగేంద్ర మాధవ్. 1973 ఆగష్టు 10వ తేదీన.. విశాఖ జిల్లా మద్దిలపాలెంలో జన్మించారు. మాధవ్ ఉన్నత విద్యావంతుడు. కాస్ట్ అకౌంటెంట్ కోర్సు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదివారు. ఆయన రాజకీయ ప్రయాణం అఖిల భారత్ విద్యార్థి పరిషత్‌తో ప్రారంభమైంది. చిన్నప్పటి నుంచి రాష్ట్ర స్వయం సేవక్ సంఘ్‌లో చురుకుగా వ్యవహరించారు. విద్యార్థి నాయకుడుగా కెరీర్ ప్రారంభించిన మాధవ్.. యువ మోర్చాలో విద్యార్థి, సామాజిక అంశాలపై పోరాటం సాగించారు. ఆయన కుటుంబానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌తో పాటు బీజేపీతో విడదీయరాని అనుబంధం ఉంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన పీవీఎన్ మాధవ్.. 2009లో తొలిసారి విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2017లో టీడీపీ–బీజేపీ–జనసేన బలపరచడంతో? ఉత్తరాంధ్ర జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో విజయం సాధించడంతో? శాసనమండలిలో తొలిసారి అడుగుపెట్టారు. ద్వితీయ ప్రాధాన్యత ఓటులో మాధవ్ గెలుపు సాధ్యం అయింది. బీజేపీ ఎ÷–లోర్ లీడర్‌గానూ పని చేశారు. ఆరేళ్లపాటు ఎమ్మెల్సీగా పనిచేసిన మాధవ్.. పార్టీకి నమ్మకస్తుడు. మాధవ్ పేరు అధ్యక్ష పీఠం కోసం గతంలో పరిశీలించినప్పటికీ సాధ్యం కాలేదు. ఈ సారి ఉత్తరాంధ్రకు ప్రాధాన్యత, బీసీ ఫ్యాక్టర్ వంటివి కలిసి వచ్చాయి.



## పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ

### బిజెపికి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

**కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ అందచేత**

**మీకో దండం...మీ పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు**

2లో..



## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో

# భారీ పేలుడు

**మంటలు చెలరేగి పదిమంది దుర్మరణం**

**వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు**

**వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స**

శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

2లో..

## వృత్తి నైపుణ్య శ్రీవారి సేవకుల కోసం

# ప్రత్యేక యాప్



తిరుమల: వృత్తి నైపుణ్య శ్రీవారి సేవకుల కోసం నెల రోజుల్లో ప్రత్యేక అప్లికేషన్‌ను రూపొందించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం వృత్తి నిపుణుల శ్రీవారి సేవపై జేఈవో వీరబ్రహ్మంతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణులను శ్రీవారి సేవ ద్వారా తితిదేలో ముఖ్యమైన 10 విభాగాల్లో వారి సేవలను ఉపయోగించుకునేందుకు కార్యాచరణ రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు. సాంకేతిక విభాగాల్లో కూడా సాంకేతిక నిపుణుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించామని చెప్పారు. ప్రతి విభాగంలో అవసరాన్ని బట్టి శ్రీవారి సేవ ద్వారా వృత్తి నైపుణ్య సేవకుల సేవలను వినియోగించేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించినట్లు వెంకయ్య చౌదరి తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణుల సేవలను వినియోగించుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముందుగా ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని ప్రవేశపెట్టి, ఆ తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేస్తామని వెల్లడించారు. త్వరలోనే దీనిపై విధివిధానాలు రూపొందించి సుస్థిర వ్యవస్థగా మార్చేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



2లో..

## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

**నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా**

**అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్**

# బిజెపి, బిఆర్ఎస్ బంధం మరితం బలోపేతం

**రాంచందర్ రావు నియామకే ఇందుకు నిదర్శనం**

**టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి**



హైదరాబాద్:రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు బీజేపీ మద్దతు ఇస్తుందని.. అలాగే కేంద్రంలో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇదే రెండు పార్టీల సారాంశమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన వేళ.. రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అందులో భాగంగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకం జరగనుందని ఆయన వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయంటూ ఆయన జోస్యం చెప్పారు. బీజేపీ ఈక్వల్ టూ బీఆర్ఎస్ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సామా రామ్మోహన్ రెడ్డి.. తన ఎక్స్ ఖాతా వేదికగా సోమవారం వెల్లడించారు. రామ్మోహన్ రెడ్డి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎందుకంటే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నియమించాలని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుంది. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు పేరు దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తుంది. అదీకాక ఈ పదవికి మరో నామినేషన్ దాఖలు కాకపోవడంతో రామచందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించే అవకాశముంది. ఇక ఇప్పటి వరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో బీఆర్ఎస్ పార్టీ నేతలకు రాజకీయంగా వైరం ఉన్న సంగతి అందరికి తెలిసిందే. మరోవైపు 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల మందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్‌ను ఆ పదవి నుంచి తొలగించి.. ఆ స్థానంలో కిషన్ రెడ్డిని పార్టీ అగ్రనాయకత్వం నియమించిన సంగతి తెలిసిందే. నిర్ణయాన్ని ఆ పార్టీలోని పలువురు సీనియర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో ప్రముఖ నటి విజయశాంతి సైతం ఉన్నారు. కానీ ఆమె సూచనలు, సలహాలను సైతం ఆ పార్టీ అగ్రనాయకత్వం పక్కన పెట్టింది. దీంతో బీజేపీకి విజయశాంతి గుడ్ బై చెప్పి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు కోసమే బీజేపీ అగ్రనాయకత్వం ఈ నిర్ణయం తీసుకుందనే ఒక వాదన ఆ సమయంలో బలంగా నడిచింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం.. ప్రస్తుతం ఆ పార్టీపై తీవ్ర ప్రభావం చూపనుందనే ఓ చర్చ అయితే సాగుతుంది. అలాంటి వేళ.. టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# పార్టీ అధ్యక్ష పదవి ఎంపికవేళ



హైదరాబాద్: పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ..మీకో దండం.. మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకు తన అనుచర గణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్దతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారనర్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక

ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, అన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు. పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు బండి సంజయ్ సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కుండ బద్దలు కొట్టారు.

# అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ ౹÷ర్ అయ్యారు.

శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్౹÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎ ల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి




గుర్తుచేశారు. ప్రభుత్వ సర్వీసులు అన్నిసేవలను ఆగస్టు 15వ తేదీ నాటికి వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. జనవరి ఒకటోవ తేదీ నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతి నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. దీనికోసం ఎకో సిస్టంతో పాటు యూజ్ కేస్‌లు కూడా రావాలని సూచించారు. టాప్ ఏఐ యూసేజ్‌లో చైనా, యూఎస్, ఇండియా మాత్రమే ముందు ఉన్నాయని వివరించారు. టిసీఎస్ మనతో ముందునుంచి ట్రావెల్ చేస్తోందని.. ఇప్పుడు డేటాలింక్‌పై పనిచేస్తుందని చంద్రబాబు వెల్లడించారు. 'నిజానికి క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయాలనుకున్నాం. దీనిపై ముఖ్యమైన వ్యక్తులను ఆహ్వానించాలనుకున్నాం. ఆ సమయంలోనే భారత ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌ను అనౌన్స్ చేసింది. వెంటనే కామకోటి మా వద్దకు వచ్చి ఈ విషయం చెప్పారు. వెంటనే నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగా... వారు ఓకే చెప్పారు. ఎలా ముందుకు వెళ్లాలని కూడా అడిగాం. ఈ రంగంలో మరింతమంది ముందుకు రావాలని ఎకో సిస్టంను టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ద్వారా చేయగలిగాం. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టం క్రియేట్ చేయాలి. ఐటీని నేను 1983-84లోనే అప్లైడ్ చేశాను. లోకేష్ పుట్టిన సమయం అది. దానిలో భాగంగా నేను అమెరికా వెళ్లాను.... మైక్రోసాఫ్ట్‌తో పాటు అన్ని నగరాలు తిరిగి ప్రయత్నం చేశాను. బ్రిటిష్ వాళ్లు మన కోహినూరు డైమెండ్‌ను తీసుకుపోయినా.. ఇక్కడ ఇంగ్లీష్ వదిలి వెళ్లారు. నేను అమెరికా నుంచి తిరిగి రాగానే అనేక ఇంజనీరింగ్ కాలేజ్‌లు ప్రారంభించి ఐటీ ఎడ్యూకేషన్‌ను పెంచాను. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారింది. మేము గర్వంగా చెబుతున్నాం మేము మీదేశానికి సేవ చేస్తున్నాం అంటూ

అమెరికన్ కాన్సులెట్ జనరల్‌తో చెప్పారు. గతంలో ఎక్కువ ఫోన్ బిల్లు వస్తుందని నేను లోకేష్‌కు అమెరికా కూడా ఫోన్ చేయలేకపోయాను. దీంతో ఇతర దేశాల్లో పరిణామాలు చూశాను... సెల్‌ఫోన్ తేవాలని చెప్పాను. అయితే అప్పట్లో పేదరికం గురించి మాట్లాడేవారు...సెల్‌ఫోన్ ఎలా అన్నారు. ఇప్పుడు భర్త లేకుండా భార్య, భార్య లేకుండా భర్త జీవించగలుగుతున్నారు. అయితే వీరిద్దరూ సెల్ లేకుండా ఉండలేకపోతున్నారు' అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర ఆదాయంలో 75 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తోంది.. ఐటీ సెక్టార్ తో పాటు వేర్వేరు రంగాల్లో తెలుగు వారే కీలకంగా ఉన్నారని తెలిపారు. కేవలం ఈ 25 ఏళ్లలోనే ఈ మార్పులన్నీ వచ్చాయి.. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉండాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మానవాళి జీవితంలో సాంకేతిక పరిజ్ఞానం మిళితం అయిపోయింది.. ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక సంస్కరణలు భారత ముఖ చిత్రాన్ని మార్చేశాయి.. అందులో నేను కూడా కీలక భాగస్వామిని కావటం నా అదృష్టం.. గతంలో లైటెనింగ్ కాల్ చేయాలన్నా 7 రోజులు పట్టేది.. అలాంటి సవాళ్లన్నీ దాటుకుని ఆధునిక సాంకేతిక యుగంలోకి అడుగుపెట్టాం.. ఇప్పుడు మొబైల్ ఫోన్ మన జీవితాల్లో ముఖ్యమైన భాగస్వామిగా మారిందన్నారు. యంగ్ ఇండియా మన దేశానికి ఉన్న అతిపెద్ద అడ్వాంటేజ్.. క్వాంటం వ్యాలీ డీప్ టెక్నాలజీ ఇప్పుడు సరికొత్త విప్లవం.. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఏరో స్పేస్ టెక్నాలజీలో చాలా అవకాశాలు ఉన్నాయి.. ఎలక్ట్రానిక్స్ రంగంలోనూ పుష్కలంగా ఉన్నాయి. డ్రోన్లు యుద్ధాలకు, పౌర సేవల కోసం ఉపయోగపడుతున్నాయి.. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం.. ఆగస్టు 15 నుంచి వంద శాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తామని తెలిపారు. 2026 జనవరి 1 నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ పార్క్ పనిచేయటం ప్రారంభం అవుతుంది.. ఒక ఎకోసిస్టం కూడా ఏర్పాటు అవుతుంది. వంద యూజ్ కేసెస్ కూడా పరీక్షిస్తాం.. ఇతర దేశాలతో పోలిస్తే ఏఐ వినియోగం భారత్ లోనే ఎక్కువ ఉంటుంది.. డేటా లేక్ పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ౹÷ల్స్, క్లౌడ్ డేటా ద్వారా పాలన జరుగుతోంది.. రియల్ టైమ్ డేటా కూడా అందుబాటులోకి వచ్చింది. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా సమాచారం వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటం కంప్యూటింగ్ అవసరం.. 42 పారామీటర్ల సమాచారాన్ని కూడా సేకరించి విశ్లేషించే అవకాశం ఉటుంది. సాయిల్ మాయిశ్చర్ లాంటి అంశాలను క్వాంటం కంప్యూటింగ్ తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు.. ఈ రంగాల్లో స్టార్టప్ లు కూడా వస్తే విస్తృతమైన అవకాశాలు ఉంటాయి.. ఫార్మా రంగంలోనూ విశేషమైన పరిశోధనలు సాగించవచ్చు.. భారత్- యూఎస్ అతిపెద్ద ప్రజా స్వామ్యాలు సుదీర్ఘకాలం పాటు కలసి పనిచేస్తాయి.. సాఫ్ట్‌వేర్ లో భారత్ బలంగా ఉన్నా ఉత్పత్తుల విషయంలో చాలా బలహీనంగా ఉన్నాం.. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటం కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు.. ఈ రంగంలో ఓ ఎకో సిస్టంను తీర్చిదిద్దుదాం.. యుద్దానికి మనుషుల్ని పంపించటం పాత విషయం అయిపోయిందన్నారు. ఇప్పుడు అంతా సాంకేతిక యుద్ధమే.. ఐక్య రాజ్య సమితి క్వాంటం కంప్యూటింగ్ సంవత్సరంగా ప్రకటించింది.. క్వాంటం శాటిలైట్ అందుబాటు లోకి వస్తే మనకు ఎంతో లబ్ది చేకూరుతుంది.. సాధారణ పౌరుడి వరకూ కంప్యూటర్ సాంకేతికతను తీసుకెళ్లేలా గతంలో ప్రయత్నాలు చేశాం.. అందుకే చాలా మంది ఐటీ నిపుణులు ఇక్కడి నుంచి తయారయ్యారు.. గతంలో ఐటీ మంత్రులు కేవలం గ్రాడ్యుయేట్లు మాత్రమే ఉండేవారు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా కార్నెగీ

మెలన్ యూనివర్సిటీలో చదివిన లోకేష్ ఉన్నారు.. ఆయనకు ఓ విజన్ ఇస్తున్నా క్వాంటం వ్యాలీ ద్వారా వాటిని సాధించాలి.. ఈ మూమెంటంలో అంతా భాగస్వాములు కావాలని అన్ని బహుళజాతి సంస్థలకూ పిలుపును ఇస్తున్నానన్నారు. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాలని కోరుతున్నాను.. భారత్ లో ఉత్పత్తిని తయారు చేసి ఇక్కడి మార్కెట్ నే వాడుకోండి.. ఇన్నోవేషన్ కు ఆకాశమే హద్దు.. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్.. అమరావతితో పాటు ఐదు ప్రాంతాల్లో ఈ తరహా హబ్ లను ఏర్పాటు చేశాం.. వాటిని వినియోగించుకోవాలని పరిశ్రమలను, స్టార్టప్ లను కోరుతున్నా.. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ ను తయారు చేయాలని లక్ష్యం ఇచ్చాం.. క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది.. నేను నిత్యవిద్యార్థిని.. భవిష్యత్ సాంకేతికతను పాలనలో ఎలా సమ్మిళితం చేయాలన్నదే నా లక్ష్యం.. కేంద్ర సహకారంతో అన్ని లక్ష్యాలనూ సాధిస్తామని తెలిపారు. అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై నిర్వహించిన నేషనల్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తామన్నారు. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నామని చెప్పారు. అమరావతికి రావాలని స్టార్టప్ సంస్థలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు విజనరీ లీడర్‌షిప్ గురించి అందరికీ తెలుసని.. ఆయన ఎప్పుడూ సాంకేతికతకు పెద్దపీట వేస్తారని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌నకు వచ్చిన ఐటీ, ఎంఎన్‌సీ కంపెనీల ప్రతినిధులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.



# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భాం÷-రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# జగన్ తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు

అమరావతి,: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడం మన ప్రధాన కర్తవ్యం అని పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పార్టీకి నిజమైన బలం కార్యకర్తలేనని.. మన నాయకుడు వైఎస్ జగన్ శక్తి కూడా కార్యకర్తలేనని.. పార్టీ తన ప్రస్థానంలో అనేక రికార్డులు సృష్టించిందని అన్నారు. వైఎస్ జగన్ తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. పాలనలో డెలివరీ మెకానిజం డెవలప్ చేయడంతో పాటు, విద్య, వైద్యం వంటి కోర్ సెక్టార్స్‌ను ప్రతి గడపకు తీసుకెళ్ళారు. రాష్ట్రాన్ని అభ్యుదయ పథంలో నడిపించేందుకు, ఏమేం చేయాలో ఆలోచించి, వాటిని అమలు చేశారు. సంక్షేమానికి నిజమైన అర్థం చెప్పిన పాలన మనది. అదే కూటమి ప్రభుత్వంపై ఏడాది పాలనతోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని సజ్జల పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ మైనారిటీ విభాగం ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ విభాగాల అధ్యక్షులతో పాటు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ మైనారిటీ

విభాగం చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..

మరో వైపు జగన్ ప్రజాదరణ నానాటికి మరింత పెరుగుతోంది. ఆయన ఎక్కడికి వెళ్లినా, స్వచ్ఛందంగా వేలాది మంది తరలి వస్తున్నారు. అందుకే ఆయన పర్యటనలు అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. ఇటీవల పలు ఆంక్షలతో జగన్ పల్నాడు జిల్లా పర్యటన అడ్డుకోవాలని చూస్తే, సాధ్యం కాలేదు. ఇప్పుడు నెల్లూరు జిల్లా పర్యటన అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేసులు పెట్టి ఎలాగైనా కట్టడి చేయాలని చూస్తున్నారు. పోలీసులను అడ్డ పెట్టుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ప్రశ్నించే గొంతులు నొక్కుతోంది. ఎక్కడికక్కడ అణిచివేసే ధోరణితో పని చేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో అప్రకటిత ఎమ్జర్గ౹÷న్సీ కొనసాగుతోంది. ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపే తప్పుడు సంప్రదాయానికి ఈ ప్రభుత్వం నాంది పలుకుతోంది. అయితే ఆ కేసులు ఎదుర్కొనే సత్తా మన నాయకుడికి ఉంది. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతోంది. ఒక్క పథకం కూడా అమలు చేయకున్నా, లక్షల కోట్ల అప్పు చేస్తున్నారు.

న్నికలు ఎప్పుడొచ్చినా, మనం ధీటుగా ఎదుర్కోగలం. మనం సంస్థాగతంగా ఇంకా బలపడాలి. పార్టీ నెట్‌వర్క్ అనేది కేంద్ర కార్యాలయం నుంచి గ్రామస్థాయి వరకు వెళ్ళాలి. పార్టీలో అన్ని కమిటీల నియామకం పూర్తయితే 18 లక్షల మంది క్రియాశీలక సభ్యులవుతారు. అప్పుడు చంద్రబాబు చేస్తున్న దుర్మార్గాలు, రాష్ట్రానికి చేస్తున్న నష్టాలను ఇంకా గట్టిగా ప్రచారం చేయగలం. అలాగే మన పార్టీపై అదే పనిగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ధీటుగా ఎదుర్కోగలగుతాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగింది. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమం గతంలో ఏనాడూ లేని విధంగా గత ప్రభుత్వంలో కొనసాగింది. మన పార్టీ ఎప్పుడూ మైనారిటీల పక్షాన నిలబడింది. ఇక ముందు కూడా అలాగే ఉంటుంది. అందుకే ఎన్నికలు ఎప్పుడొచ్చినా మైనారిటీలంతా మన వెంటే ఉండేలా, మీరంతా కృషి చేయాలి.

# టిడిపి గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోంది

అమరావతి: టీడీపీ ఎమ్మెల్యేలు దోపిడీ కార్యక్రమాల్లో మునిగిపోయారని పొలిట్ బ్యూరో సమావేశానికి 56 మంది గైర్హాజరు అయ్యారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి 15 మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో విహరిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడీ చేస్తూ, మద్యం కమిషన్లు దండుకుంటూ వారంతా బిజీగా ఉన్నారు. అబద్ధాలను నిజం చేయటానికి ఎల్లోమీడియా ద్వారా విషం చిమ్ముతున్నారని అంటూ అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-2019 మధ్య జనాన్ని మోసం చేసినందునే 2019 ఎన్నికలలో చంద్రబాబు ఓటమి పాలయ్యారు. రైతు రుణమాఫీ సహా ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. అందుకే జనం ఓడించారు. 2024లో గెలిచాక కూడా మళ్ళీ జనాన్ని మోసం చేస్తున్నారు. జగన్ ఖజానాని ఖాళీ చేశారనీ అందుకే సంక్షేమాలను అమలు చేయలేదని అబద్ధాలు మొదలు పెట్టారు. పెద్ద పెద్ద కాంట్రాక్టులన్నీ లోకేష్ కమిషన్లు తీసుకుని టెండర్లు పిలుస్తున్నారు. రెండు లక్షల కోట్లు అప్పు చేసి అమరావతి నిర్మాణం చేయాలని చంద్రబాబు చూస్తున్నారు. ఈ ఒక్క ఏడాదే దుర్మార్గపు పాలన చేశారు. రానున్న రోజుల్లో ఇంకా పరమ దుర్మార్గపు పాలన చేస్తారు' అంటూ అంబటి రాంబాబు మండిపడ్డారు. 'గంజాయి ఎక్కడ పడితే అక్కడ దొరుకుతోంది. మహిళలపై దారుణాలు జరుగుతున్నాయి. కుప్పంలోనే ఒక మహిళను చెట్టుకు కట్టేసి కొడితే ఏం చేశారు?. డైలాగులు చెప్పినంత సీరియస్‌గా పరిపాలన చేయటం లేదు. లోకేష్ కు సిగ్గు ఉంటే టెన్త్ మూల్యాంకనం తప్పిదాలకు బాధ్యత వహించి రాజీనామా చేయాలి. లోకేష్‌కు అలాంటి సిగ్గు లేదు. చంద్రబాబు చేతిలో పాలన లేదు.. అంతా లోకేషే. ఇన్నేసి దుర్మార్గాలు చేస్తూ సుపరిపాలన అని ఎలా చెప్తారు?' అంటూ అంబటి రాంబాబు ప్రశ్నించారు. జగన్ అంటే చంద్రబాబుకు విపరీతమైన ఈర్ష్య, భయం. కూటమి ఎమ్మెల్యేల గ్రాఫ్ పడిపోతోందని ఎల్లో మీడియానే చెప్తోంది. ఎమ్మెల్యేలేమో చంద్రబాబు గ్రాఫే పడిపోయిందని చెప్తున్నారు. ఒక్క సంవత్సరంలోనే ఈ స్థాయిలో గ్రాఫ్ పడిపోవటం ఏ రాష్ట్రంలో కూడా జరగలేదు. వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడానికే పోలీసు వ్యవస్థను వాడుకుంటున్నారు. ఎండియూ వాహనాలు, వాలంటీర్లను తొలగించి సామాన్యులను కూడా వేధిస్తున్నారు. చంద్రబాబు మాటలను ఆయన పార్టీ వారే వినిపించుకోవటం లేదు.

ఉత్తేజిత దినపత్రిక



# కుదిపేస్తున్న ధరల దాడి..ద్రవ్యోల్బణం !



దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులను నివారించడంలో పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. రూపాయి మారకం విలువ నానాటికి దిగజారుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం 84 రూపాయలు దాటింది. ధరలు స్వారీ చేస్తున్నాయి. ప్రధానంగా బియ్యం,ఉప్పు,పప్పుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా అజమాయిషీ చేయడంలేదు. ధరలను కంట్రోల్ చేయడం తమ పని కాదన్న రీతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ధరలను అదుపు చేసే యంత్రాంగం లేకుండా పోయింది. పాలకులకు ఇది పని కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మోడీ పాలనలో గత పదేళ్లుగా అన్నిరకాల వస్తువుల ధరలు, మందుల ధరలు దాడి చేస్తున్నా పట్టించుకోవడం లేదు. జిఎస్టీ గురించి సమీక్షించకుండా నిరంకుశం గా వ్యవహరిస్తున్నారు. దీనికితోడు నిత్యావసర ధరలతో పాటు, నిత్యం వాడే మందుల ధరలు కూడా ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ఇవన్నీ వాటంతట అవే పెరుగుతున్నాయని అనుకోవడానికి లేదు. అయినా నియంత్రించే వ్యవస్థ లేకుండా పోయింది. వ్యాపారులపై అజమాయిషీ లేకపోవడంతో ధరలతో దాడి చేస్తున్నారు. పేదవాడు మరింత పేద వాడుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు. పేదరిక నిర్మూలన గురించి మాట్లాడుతున్న మోడీ సర్కార్ ఈ పరిస్థితులను సమీక్షించడం లేదు. ఎక్కడ పేదరికం పోయిందో చెప్పడం లేదు. పేదరికం పోతే పేదలకు ఉచిత బియ్యం పంపిణీ ఎందుకు చేస్తున్నారో చెప్పడం లేదు. వ్యవసాయోత్పత్తులను పెంచి, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం ద్వారా దేశంలోని పేదలకు అన్నం పెట్టాలన్న ప్రణాళికలకు అడుగులు పడడం లేదు. సహజంగానే వ్యవసాయిక దేశమైన భారత్‌లో ఉన్న నేలలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. సహజవనరులు కూడా ఉన్నాయి. పరిమితంగా ఉన్న వనరులను సమర్ధవంతంగా ఉపయోగించడం వంటి విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాటించట్లేదు. పథకాల పేరుతో పంచడం తప్ప, ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించడం లేదు. నీటి వనరులను సద్వినయోగం చేసే దిశగా సాగడం లేదు. వ్యవసాయోత్పత్తులు పెరుగుతున్నా వాటిని ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. అలాగే వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించి..వేదేశీ మారక ద్రవ్యం సంపాదించేలా ప్రణాళికలు లేకుండా పోయాయి. వ్యవసాయ అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి కుంటుపడటమే ధరలు నానాటికీ పెరగడానికి కారణంగా చూడాలి. ఇబ్బడిముబ్బడిగా ఉచిత పథకాలు, డబ్బుల పందేరంతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అన్నింటికీ ప్రభుత్వాలపై ఆధారపడేలా చేస్తున్నారు. పేదరికానికి మూలం ప్రభుత్వ విధానాలే అన్నది గుర్తించడం లేదు. ప్రజలను దేశ ఉత్పత్తిలో భాగస్వాములుగా చేయడం అన్నది పక్కన పెట్టేశారు. ప్రజలను చైతన్యవంతులుగా, విజ్ఞానవంతులుగా, ఆలోచనా పరులుగా, అవగాహనాపరులుగా చేస్తే తమకు ముప్పు అన్న ఆలోచనలో రాజకీయ పార్టీల నేతలు, పాలకులు ఉన్నారు. భారతదేశంలో ఆర్థిక, సామాజిక, రంగాల అభివృద్ధి జరుగుతుందని అనుకుంటున్నా అది ఎంతన్నది ...మన ఆర్థికాభివృద్ధిని లెక్కలేసుకుంటే కొంతేనని తెలుతుంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ నానాటికీ దిగజారి చివరకు ఎటుదారితీస్తుందోఅన్న భయం కలుగుతోంది. దారిద్ర్య సూచికలో భారతదేశం 107వ స్థానానికి పడిపోయింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశ స్థితిని దారిద్ర్యం వైపు, దివాళాకోరుతనం వైపు చూడడానికి ఒక అవకాశం కలిగింది. ఈ విధంగా భారతదేశం దిగజారిపోవడానికి కారణం పాలకవర్గం తీసుకుంటున్న తిరోగమన చర్యలే అని చెప్పక తప్పదు. కార్పొరేట్ శక్తులు, బ్యాంకులకు డబ్బులు ఎగవేసిన వాళ్ళు, అవినీతి అధికారులు, దోపిడీని కొనసాగిస్తున్న రాజకీయ నాయకులే అత్యధికం. భారతదేశం ఎందుకు ఆర్థికంగా సంక్షోభంలో వుందని పరిశీలిస్తే పాలకుల తిరోగమన విధానాలు కారణంగా చెప్పుకోవాలి. వ్యవసాయ పశు గుణాభివృద్ధి ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాలను ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు ఊతంగా ఉండే వ్యవసాయ రంగాన్ని,పాడి పరిశ్రమను శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయడం లేదు. రైతులను, రైతు కూలీలను నిరంతరం సంక్షోభంలో ముంచుతున్నారు. దేశంలో వ్యవసాయ భూమి విస్తరించట్లేదు. పేద ప్రజలకు భూములు ఇవ్వడంలేదు. పాలకవర్గాలు వీటన్నింటినీ విస్మరించడం వల్లే ఈ రోజున పేదరికం పెరిగిపోతోంది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే వివిధ ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయి. వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తి సాధించడం, ఆహార వస్తువుల ధరలస్థిరీకరణ సాధించడం,పేద ప్రజలకు ఆహార భద్రత కలిగించడం, వ్యవసాయదారులు, వినియోగదారుల ప్రయోజనాల మధ్య సమతూకం సాధించడం వంటివి ముందుకు సాగడం లేదు. ముఖ్యంగా సంస్కరణలు వృద్ధిరేటును పెంచినప్పటికి నిరుద్యోగ నిర్మూలనకు పెద్దగా తోడ్పడలేదు. ముఖ్యంగా సంఘటిత రంగంలో ఉపాధి తగ్గిపోతున్నది. రెగ్యులర్ ఎంప్లాయిస్ తగ్గుతూ క్యాజువల్ లేబర్ పెరుగుతున్నారు. క్యాజువల్ లేబర్‌ను, ప్రభుత్వ ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చకపోవడం వలన వారు అభద్రతలో వున్నారు. సమగ్రాభివృద్ధి చెందాలి అంటే పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే సాధ్య మని గుర్తించి ముందుకు సాగాలి. వ్యవసాయఅభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. విప్లవాత్మక చర్యలకు పూను కోవాలి. అలాగే పాడి రంగాన్ని, కోళ్ల పరిశ్రమల అభివృద్ధి తదితర రంగాలను ప్రోత్సహించాల్సి ఉంది.

## గురివింద సామెత చందంగా

# కెటిఆర్ వ్యవహారం !

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని వేమన ఏనాడో చెప్పాడు. ఇది అచ్చంగా బిఆర్ఎస్ నేతలకు వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా కెటిఆర్, హరీష్ రావులకు అచ్చుగుద్దినట్లుగా ఉంటుంది. మొగుణ్ణి కొట్టి మొగుసాలకు ఎక్కిందన్నది సామెత. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారు. పదేళ్ల పాపాల గురించి మాట్లాడరు. తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పరు. తమ పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పరు. ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పరు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలి. నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా పదినెలల ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగుదాం. కానీ పదేళ్ల అవినీతి గురించి చర్చించకుండా..కేవలం పది నెల్లలోనే అవినీతి జరిగిందని చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. ముందుగా పదేళ్ల అవినీతిపై ఊరూవాడా చర్చిద్దాం. ఎవరెవరి భూములు పోయాయో, ధరణితో ఎంతమందిని మోసం చేశారో చర్చిద్దాం. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా రచ్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. ఆ తర్వాత కొద్ది పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు పార్టీ మారడంతో కారు పార్టీలో నిస్తేజం నిండింది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయ మౌనం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం దారుణం కాక మరోటి కాదు. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇవన్నీ ప్రజలు నమ్ముతారని అనుకుంటే అవివేకం తప్ప మరోటి కాదు. ఇవన్నీ ఎక్కడ మెడకు చుట్టుకుంటాయో అన్న భయంతోనే కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. గతంలో ఎమ్మెల్యేలను మరి గొర్రెల్లాగానే కొనుగోలు చేశారా అన్నది చెప్పాలి. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వరదలు, రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికలపూడి గాంధీ సవాళ్ల వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఇంత ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడుతున్నారంటే అది రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిన స్వేచ్ఛ అని చెప్పక తప్పదు. గతంలో జర్నలిస్టులను మాట్లాడనీయలేదు. సోషల్ మీడియా వారిపైనా కేసులు పెట్టారు. వేధింపులు చేశారు. సిఎంను కలవకుండా చేశారు. మంత్రుల దగ్గరకు రాకుండా
కట్టడి చేశారు. ఇన్ని మాట్లాడుతున్న కెటిఆర్ తన హయాంలో జరిగిన అవినతి కేసుల గురించి ముందుగా సమాధానం చెప్పాలి. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో కెటిఆర్‌ను ఎసిబి అరెస్టు చేస్తోందని కాంగ్రెస్ మంత్రులు గత కొద్ది రోజులుగా చెబుతున్నారు. అరెస్టుపై గవర్నర్ అనుమతి తీసుకున్నారని త్వరలోనే కేటీఆర్ అరెస్టు అవడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి కేటీఆర్ ఢిల్లీ యాత్ర అందరినీ ఆకర్షించింది. అరెస్టు నుండి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వ సాయం కోసమే ఢిల్లీ వెళ్లారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు. గతంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఎలా వచ్చిందో కూడా తమ వద్ద ఆధారాలున్నాయని చెప్పడం గమనార్హం. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కేటీఆర్ ఢిల్లీలో కాలుపెట్టడం మరింత సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని అందరికీ తెలిసిదే. బీజేపీ నేతలతో మంతనాలు
జరిపేందుకేనా అన్న ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో తెలంగాణలో తనపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ అమృత్ టెండర్ల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అమృత్ పథకంలో పనులకు గాను 8888 కోట్ల టెండర్లను పిలిచిన రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి కంపెనీ కట్టబెట్టారని కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయనకు అందజేశారు. పార్లమెంట్ సమావేశాల్లోగా రేవంత్ సర్కార్ పై చర్యలు తీసుకోవాలని ఢిల్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్చాల్సిందే.

# ఈ సారి కేడర్ కు ప్రాధాన్యం

కడప:వైసీపీ అధినేత జగన్ మొన్నటి ఎన్నికలతో చాలా వరకూ డీలా పడిపోయారు. ఆయన ఊహించని అపజయాన్ని చవి చూశారు. ఆయన అంచనాలకు అందని ఓటమి ఇది. ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు కారణమని ఆయన చెబుతున్నప్పటికీ ప్రజల్లో కూడా కొంత వ్యతిరేకత వస్తుందని ఆయనకు అర్థమయింది. క్యాడర్ కూడా తమకు సరిగా సహకరించలేదని పూర్తిగా అర్థమయింది. సొంత జిల్లా కడపతో పాటు రాయలసీమలోని అన్ని జిల్లాల్లో కూటమి దాదాపు ఎక్కువ స్థానాలలో విజయం సాధించడంతో ఆయనకు ఏం జరిగిందో కూడా అర్థం కావడం లేదు. కనీసం ఓటమికి గల కారణాలను వెతుక్కునేందుకు కూడా జగన్ సిద్ధపడటం లేదు. ఎందుకంటే ఏ కారణం వెతికినా.. చివరకు ఓటమికి ప్రధాన కారణం తనవైపు అన్ని వేళ్లు చూపిస్తుండటమేనని అనుకోవాలి. తన పోకడ వల్లనే వైసీపీ క్యాడర్ దూరమయిందని ఆయనకు తెలిసినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకే ఈసారి అధికారంలోకి వస్తే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెబుతున్నారు. సామాజిక వర్గాల నినాదం కూడా పనిచేయలేదు. అభ్యర్థులను మార్చినా ఫలితం మారలేదు. ఎన్ని కోట్ల రూపాయలు బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో చెప్పిన సమయానికి జమ చేసినా ఈవీఎంల బటన్ మాత్రం తనకు అనుకూలంగా పడలేదు. దీంతో తాను చేసిన తప్పొప్పులను జగన్ లోలోపల సమీక్షించుకునే పరిస్థితికి వచ్చారు. మరోవైపు ఒంటరిపోరాటం కూడా ఓటమికి ఒక కారణంగా ఆయన చూస్తున్నారు. చంద్రబాబు నాయుడు కూటమి గట్టినప్పుడల్లా విజయం సాధించి ముఖ్యమంత్రి అవుతున్నారు. ఓట్లు బదిలీ జరగడంతో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద సరైన విధంగా ఏర్పాట్లు, క్యాడర్ అందుబాటులో ఉండేందుకు పొత్తు ఉపయోగపడుతుందన్నది చంద్రబాబు ఆలోచన కార్యరూపం దాల్చిన తర్వత జగన్ కూడా అర్థమయింది. అందుకే జగన్ ఆలోచనల్లో కూడా మార్పు వస్తున్నట్లు కనిపిస్తుంది. ఈసారి ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే కంటే పొత్తులతో కలసి వెళ్లడం మంచిదన్న అభిప్రాయంతో జగన్ ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీని వల్ల ప్రతిపక్ష బలం పెరగడం అటుంచి.. నైతికంగా మద్దతు లభిస్తుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. అయితే ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలన్న దానిపై జగన్ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. కాంగ్రెస్ తో చేతులు కలపలేరు. అలాగే కూటమిలో ఉన్న బీజేపీని బయటకు తెచ్చి పొత్తు పెట్టుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో జగన్ చూపు వామపక్ష పార్టీలపై పడిందని చెబుతున్నారు. కొన్ని స్థానాలు ఇచ్చి కూటమి ఏర్పాటు చేసుకుంటే తనకు నైతిక బలం పెరుగుతుందని, వాయిస్ కూడా ఎక్కువవుతుందని జగన్ భావిస్తున్నట్లు తెలియవచ్చింది. అయితే ప్రతిపాదన వారి నుంచి వస్తే జగన్ కాదనలేని పరిస్థితిలో ఉన్నారు. జగన్ మాత్రం తొందరగా వారి వద్దకు పొత్తుకు రా.. రా రమ్మని మాత్రం అడగరట. వామపక్షాలు వస్తామంటే కాదనరట.

# వైసీపీ ఎమ్మెల్యేల యూ టర్న్... అసెంబ్లీకి వెళ్దామంటూ సూచనలు

విజయవాడ:అసెంబ్లీకి వెళ్లేదే లేదని పార్టీ ఎమ్మెల్యేలను కూడా ఓ మాట అడగకుండా సొంతంగా నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. వచ్చింది 11 సీట్లే అవడంతో టెక్నికల్ గా ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కదు. మరి 40 శాతం ఓట్ షేర్ దక్కించుకున్న పార్టీ ప్రజల పక్షాన సభలో ఎలా నిలబడాలో తెలియదా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. సభలో ఏదో జరుగుతుందని లేనిపోని డౌట్లు పెట్టుకుని వెళ్లకుండా ఉండడం ఏంటని అంటున్నారు. చంద్రబాబుకు 23 మంది సభ్యులు ఉన్నారు. ఐదుగురిని లాగేస్తే 17-18 మంది అవుతారు. అప్పుడు ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఉండదు లాగేద్దాం అని కొందరన్నారని, అలా చేసి ఉంటే ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఉండేది కాదు. అక్కడ కూర్చుని ఉండేవారు కాదంటూ మాట్లాడారు. అంటే ప్రతిపక్ష హోదా దక్కాలంటే ఏ పార్టీకైనా 10 శాతం సీట్లు ఉండాలన్నది అందరికి తెలిసిన లెక్కే కదా. మరి ఇప్పుడు 11 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష హోదా అడగడమే అసలైన వింతవాదన.ఇప్పుడు అసలు టాపిక్ ఏంటంటే.. అసెంబ్లీకి వెళ్లేది లేదని జగన్ అంటున్నారు. దూరంగా ఉంటున్నారు కూడా. కారణం.. అందరు ఎమ్మెల్యేల మాదిరే తనకు కూడా 2 నిమిషాలే మైక్ ఇస్తారని, కావాలనే తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని చెబుతున్నారు. మాజీ సీఎం అసలు అసెంబ్లీకి వెళ్లను అనడానికి ఇదే మెయిన్ రీజనా.. మరేదైనా ఉందా అన్న విషయం చుట్టూ చర్చ జరుగుతోంది. అయితే తెరవెనుక లెక్కలు చాలానే ఉన్నాయంటున్నారు. ఏపీ అసెంబ్లీలో సీట్లు గెలిచినవి నాలుగే పార్టీలు. అందులో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. అవి అధికార పక్షం. మరి సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సింది వైఎస్సార్ సీపీ మాత్రమే. కానీ తాము అక్కడ మాట్లాడం.. సభ బయటే మాట్లాడుతాం అంటోంది వైసీపీ. నిజానికి అసెంబ్లీకి వెళ్లకూడదు అన్న నిర్ణయం తీసుకోవడంపై వైసీపీలో అంతర్గతంగా రకరకాల చర్చలు జరుగుతున్నాయి.ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి. నేను అక్కడికి రాను.. ఇక్కడికి రాను.. అనడం ప్రజాస్వామ్యానికే పెద్ద ముప్పు అన్న వాదన కూడా పెరుగుతోంది. రైట.. వైసీపీ అధినేత జగన్ సభకు వెళ్లకూడదని బలమైన నిర్ణయం తీసుకున్నారు. బాగానే ఉంది.. మరి మిగతా 10 మంది ఎమ్మెల్యేల అభిప్రాయం అసలు తీసుకున్నారా లేదంటే ఏకపక్షంగా తన నిర్ణయాన్ని అందరిపై రుద్దారా అన్న చర్చ పార్టీలో అంతర్గతంగా నడుస్తోంది. కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాది కూడా కాలేదు. ఇప్పటి నుంచే సభకు వెళ్లకుండా ఉండడం అంటే రాజకీయంగా పార్టీకి పెద్ద దెబ్బే పడుతుందన్నది టాక్. ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యే ఎన్నికైన్నా? ప్రజాసమస్యలు ప్రస్తావించకుండా అసెంబ్లీకి హాజరుకాకపోతే ప్రజలు మనల్ని క్షమించరేమో అని అటు ఓడిపోయిన ఎమ్మెల్యేలు, గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలు తెగ బాధపడిపోతున్నారు.

# పండగల్లో దసరాకు విశిష్ట స్థానం !

దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపుకుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగానే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశంలో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మదేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లిపోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, 'మహిషాసురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా..పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట
అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా.

ఉత్తేజిత దినపత్రిక

# జూలై 02 శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో పుష్పయాగం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 30.**

తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో జూలై 02న పుష్పయాగం వైభవంగా జరుగనుంది. ఇందుకోసం జూలై 01వ తేదీ సాయంత్రం 5.30 - 8.30 గం.ల వరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు.జూలై 02వ ఉదయం 09.30 - 11.30 గం.ల వరకు శ్రీ భూ సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం ఘనంగా నిర్వహిస్తారు. మధ్యాహ్నం 01 - 04 గం.ల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు. పుష్పయాగంలో వివిధ రకాల పుష్పాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారికి విశేషంగా అభిషేకం చేస్తారు.జూన్ 02 నుంచి 10 వరకు శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. ఈ ఉత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలిసీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం



నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.సాయంత్రం 6.00 నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. గృహస్తులు(ఇద్దరు) రూ.516/- చెల్లించి ఈ యాగంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక రవికె, ఉత్తరీయం బహుమానంగా అందజేస్తారు.వార్షిక పుష్పయాగం సందర్భంగా జూలై 01, 02 తేదీల్లో ఊంజల్ సేవను రద్దు చేశారు.

# కార్మికుల సమస్యల పైన 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి - సిఐటియు



## హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

## హమాలి కార్మికులకు పని భద్రత కల్పించాలి

**బేతంచెర్ల,.ఉత్తేజిత ప్రతినిధి**

.హమాలీ కార్మికులకు సంక్షేమ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం హై చెరువు లోడింగ్ హమాలి వర్కర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లయ్య,సిఐటియు పట్టణ నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.కానీ నేడు అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు.నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేస్తూ ఉంటే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడం ఎంతవరకు సబబు అని వారు విమర్శించారు.

పాలకవర్గం లోని బిజెపి బడా కార్పొరేట్లు అంబానీ,ఆదానులకు దాసోహం అయిందని,వారికి అనుకూలంగానే లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందన్నారు.దీన్ని అడ్డుకోవడానికి కార్మిక వర్గాన్ని నిరావధిక పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరిగే ఐక్య పోరాటంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన తెలిపారు.హమాలి వర్కర్స్ కు పిఎఫ్, ఈఎస్ఐ,సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.జులై 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను ప్రతి ఒక్క కార్మికుడు సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోహమాలి యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి తీసుకెళ్తున్న స్కూల్ విద్యార్థుల ఐదు ఆటోల స్వాధీనం





**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 30.**

జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు విద్యార్థులను తరలిస్తున్న ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.అలిపిరి వద్ద భారతీయ విద్యా భవన్ పాఠశాల నందు స్కూల్ విద్యార్థులు తరలిస్తున్న ఆటోల డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మోటారు వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు , మోహన్ కుమార్ తెలియజేశారు. వాహనాలు అధికమైన వేగంతో వెళ్లరాదని మరియు పరిమితికి మించి విద్యార్థులను తీసుకు వెళ్లే ఆటోలపై తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలియజేశారు. ముత్యాల రెడ్డి కూడలి వద్ద మోటార్ వాహన తనిఖీ అధికారి అతికానాజ్ స్కూల్ విద్యార్థులు తరలించి ఆటోలపై ఐదు కేసులు నమోదు చేయడం జరిగింది. వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రం మరియు అధిక పరిమితికి మించిన విద్యార్థులతో వెళ్లే వాహనాలపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగింది. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు ఆటోలో పంపేటప్పుడు సురక్షిత అంశాలపై శ్రద్ధ వహించాలని అలాగే పాఠశాల యాజమాన్యం కూడా డ్రైవర్లకు తగు జాగ్రత్తలు సూచనలు ఇవ్వాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశించారు

# గోనెగండ్ల మండలం లో ఉన్నటువంటి జీనియస్ గ్లోబల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి MEO గారికి వినతి.PDSU, BTSF

విషయం :గొనెగండ్ల మండలం లో ఉన్నటువంటి జీనియస్ గ్లోబల్ స్కూల్ ఎటువంటి నిబంధనలు పాటించకుండా పాఠశాలను నడుపుతున్నారనీ, వెంటనే ఆ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని PDSU నరేంద్ర గౌడ్, BtSF సుధాకర్ యాదవ్ MEO గారికి వినతి పత్రం అందజేశారు . అనంతరం వారు మాట్లాడుతూ, పాఠశాలకు సొంత భవనం లేకున్నా, రేకుల షెడ్లు వేసి నడుపుతున్నారనీ,విద్యార్థుల తల్లిదండ్రులకి మాయమాటలు చెప్పి,వసతులు అంతంత మాత్రమే ఉన్న ఫీజులు వేలకు, వేలు వాస్సులకు పాల్పడుతున్నారనీ .అలాగే కండిషన్ లేని బస్సులు నడుపుతూ, టాక్సీలు నడుపుతూ విద్యార్థులను గొర్రెల మందాల తోలుతున్నారనీ వారు మండి పడ్డారు .విద్యార్థులకు ఆడుకోవడానికి క్రీడా స్థలం కూడా లేదన్నారు.పెట్రోల్ బంకు పక్కన పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రాణాలతో చలగటం అడుతున్నారు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి విద్యాధికారులే బాధ్యులు అని వారు అన్నారు. ప్రమాదపు శత్తు అగ్ని ప్రమాదం జరిగితే,ఎమర్జెన్సీ ఫైర్ కూడా లేదన్నారు . పాఠశాల కి సీసీ కెమెరా లు కూడా ఏర్పాటు చేయలేదన్నారు . వెంటనే జీనియస్ గ్లోబల్ స్కూల్ పై చర్యలు తీసుకోని సీజ్ చేయాలనీ వారు కోరారు.ఈ కార్యక్రమం లో, శ్రీనివాసులు, శరత్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూ రీసర్వేతో బీఎస్ఎఫ్ జవాన్‌కు అన్యాయం: న్యాయం చేయాలని దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురు రాజ్ దేశాయ్ డిమాండ్. తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత.

**నందవరం(ఉత్తేజిత న్యూస్ )**



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు గురురాజ్ దేశాయ్ వినతిపత్రం అందజేశారు .గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ, నందవరం మండలం నాగలదిన్నె గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ షేక్ ఖలీల్ తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. 1996లో గురుజాల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 193బీ (ఖాతా నెం. 330)లో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, ఖలీల్ తల్లి నబూబీ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించారు. 1996 నుంచి 2022 వరకు పాసుపుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డులు, అడంగల్‌లో వారి పేర్లే ఉన్నాయని ఆయన వివరించారు.అయితే, 2022లో వైసీపీ ప్రభుత్వం చేసిన భూముల రీసర్వేలో ఈ భూమి 1.32 సెంట్లకు తగ్గిపోయింది. మిగిలిన 0.68 ఎకరాల భూమి పక్క పొలంతో కలిసిపోయిందని, దీనివల్ల షేక్ ఖలీల్ తన భూమిని కోల్పోవాల్సి వచ్చిందని గురురాజ్ దేశాయ్ పేర్కొన్నారు.అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తిసెలవుపై వచ్చిన జవాన్ షేక్ ఖలీల్ అప్పట్లోనే మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని గురురాజ్ దేశాయ్ తెలిపారు. నందవరం తహసీల్దార్ కార్యాలయం అధికారులకు పలుమార్లు విన్నవించినా వారు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భార్యాపిల్లలను వదిలి దేశం కోసం సరిహద్దుల్లో రాత్రింబవళ్లు ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ జవాన్లకు రెవెన్యూ అధికారులు చేస్తున్న న్యాయం ఇదేనా అని షేక్ ఖలీల్ ఆవేదన వ్యక్తం చేసినట్లు గురురాజ్ దేశాయ్ పేర్కొన్నారు.దేశం కోసం పోరాడుతున్న జవాన్ కు న్యాయం చేసి త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.జై జవాన్ జై కిసాన్ అంటూ అక్కడ దేశ సరిహద్దుల్లో మన దేశం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడుచూ జవాను, ఇక్కడ రైతన్న తన కాయకష్టంతో అహర్నిశలు శ్రమపడుచూ ప్రజలకు అన్నం పెడుచున్న కిసాన్ ఈ ఇద్దరికీ రెవిన్యూ అదికారులు న్యాయం చెయ్యలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రామన్న గౌడు, యూత్ అధ్యక్షులు సాదిక్ , కె. శివ ,అబ్దుల్, సలీం,సుభాన్, డానియల్, విక్టర్, గని,సందీప్, వాజిద్ మరియు దేశాయ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ అమ్మకదారులపై చర్యలు తీసుకోవాలి

**ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప**

**ఎమ్మిగనూరు -ఉత్తేజిత ప్రతినిధి**





పట్టణ పరిధిలోని దుకాణాలలో విచ్చలవిడిగా నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను అమ్ముతున్నారని, తక్షణమే అధికారులు తనిఖీలు నిర్వహించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం( పి.వై.ఎల్) డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ పరిధిలోని దుకాణాలలో ఎక్కువగా నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విచ్చలవిడిగా అమ్ముతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ రహిత ప్రదేశాలుగా తీర్చిదిద్దాలని కృషి చేస్తుంటే, దానికి భిన్నంగా ఎమ్మిగనూరు పట్టణంలో మాత్రం వ్యాపారస్తులు నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను ఎక్కువగా అమ్మకాలు జరుపుతున్నారని ఆరోపించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు, కప్పులు,వస్తువులు వలన పర్యావరణం దెబ్బ తినడంతో పాటు కాలుష్యం పెరిగిపోయి, మనుషులలో కూడా ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయని,నిషేధిత ప్లాస్టిక్ వాడకం వలన జీవప్రాణులు అనారోగ్యాలకు గురి అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపారు. అంతేకాకుండా ప్లాస్టిక్ వ్యర్థాల వలన చెత్తకుప్ప పేరుకుపోయి దుర్వాసన మరియు దోమలు బెడద ఎక్కువగా ఉందని అన్నారు. కావున మున్సిపల్ అధికారులు పట్టణంలో తనిఖీలు నిర్వహించి, నిషేధిత ప్లాస్టిక్ ను సీజ్ చేయాలని, అమ్మకదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ నాయకులు చందు,జాన్నీ, బుజ్జన్న,అనిల్, ప్రభు, అశోక్,విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

# పదవి రమణ పొందిన గుంపులకు ఘన సన్మానం

**ఉతేజిత ప్రతినిధి నందికొట్కూరుజూన్ 30**



నంద్యాల జిల్లా బనగానపల్లి నియోజకవర్గం అవుకు మండలం లో, ఎస్ ఆర్ బి సి లో సీనియర్. సహాయకులు.గా.విధులు నిర్వహిస్తున్నటు వంటి. గుంపుల. వెంకటేశ్వర్లు పదవి విరమణ పొందడం. జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు టిడిపి నాయకులు మాల మహానాడు నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బండి జయరాజు , నందికొట్కూరు మాల మహానాడు అధ్యక్షులు పబ్బతి శివప్రసాద్ , కడియం పుల్లన్న , పాలమర్రి నాగరాజు, లక్ష్మయ్య, సురేష్ గౌడ్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



:- కాంగ్రెస్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస గౌడ బిజెపిలో చేరిక.

-శత్రు దేశాలకు తగిన గుణపాఠం చెప్పిన ప్రధాని.

# భారతదేశ ప్రతిష్టను పెంచుతున్న ప్రధాని నరేంద్ర మోడీ.... అభిరుచి మధు.

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూన్ 30 :**



భారతదేశ ప్రతిష్టను ప్రపంచ దేశాలకు సైతం గుర్తించే విధంగా చేసిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కిందని నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభి రుచి మధు అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని పటేల్ సెంటర్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మానపాటి శ్రీనివాస గౌడ బిజెపి తీర్థం పుచ్చుకున్న సందర్భంగా ఏర్పాటైన సభను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు మధు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 11 ఏళ్లుగా బిజెపి ప్రభుత్వం కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజల సంక్షేమనుకై అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన అన్నారు. శత్రుదేశం అయిన పాకిస్తాన్ భారతదేశంపై పడిన కుట్రలను ఆపరేషన్ సింధూర్ పేరుతో 21 నిమిషాల్లోనే పాక్ ఉగ్రవాదాన్ని తుద ముట్టించిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేని వి అన్నారు. విశాఖ ఉక్కుకు ఇటీవలే నిధులను కేటాయించిన ఘనత బిజెపి ప్రభుత్వాన్ని దేని అన్నారు. ప్రపంచ అగ్రరాజ్యంగా ఉన్న అమెరికా ఆహ్వానాన్ని తిరస్కరించిన నరేంద్ర మోడీ భారత్ యొక్క సత్తాను చాటిందన్నారు. రాష్ట్రంలో ఓటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దెబ్బలు ఇంజన్ సర్కార్ అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ,హోం శాఖ మంత్రి అమిత్ షా నాయకత్వంలో శత్రుదేశాలను గడగడలా ఇస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తీర్థం పుచ్చుకున్న శ్రీనివాస గౌడ తో పాటు స్థానిక నాయకులు వెంకటేష్ అశ్విని కుమార్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి కుమారునికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



**ఉత్తేజిత ప్రతినిది నందికొట్కూరు జూన్ 30**

నందికొట్కూరు టిడిపి లీడర్ గని రోహు ప్ కుమారుడి వివాహ వేడుకల్లో సోమవారం పట్టణ టిడిపి నాయకులు షైక్ గాని, టౌన్ యూత్ లీడర్: ముర్తుజావలి,ఇంతియాజ్ భాష సమీ మున్నా, ఇరాన్ సాదీ, చాన్ జలీల్, శీను, మరియు టిడిపి నాయకులు హాజరై పెళ్లి కుమారునికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నందికొట్కూరు సబ్ జైల్ తనిఖీ


**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూన్ 30 :**



నందికొట్కూరు సబ్ జైలును సీనియర్ సివిల్ జడ్జి శోభ రాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శోభారాణి మాట్లాడుతూ. జైలు లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను తనిఖీ చేశారు. జైలులోని పలు విభాగాలను పరిశీలించారు. ఖైదీలకు ప్రిజన లీగల్ ఎయిడ్ క్లీనిక్ గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక పారాలీగల్ వలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయసలహాలు అందిస్తారని చెప్పారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తిచేసుకోవాలని సూచించారు. న్యాయవాదులు లేని ఖైదీలకు ఉచితంగా నియమిస్తామని తెలిపారు. 70ఏళ్లు పైబడిన ఖైదీలకు, అనారోగ్యంతో బాధపడేవారికి బెయిల్ మంజూరయ్యేలా కృషి చేస్తామని చెప్పారు.ఏవైనా సమస్యలు ఉంటే 15100 నంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. భోజన వసతుల గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్యేలూ.. తీరు మార్చుకోండి



అమరావతి: పార్టీ సమావేశం కంటే.. ఇతర కార్యక్రమాలే ఎమ్మెల్యేలకు ఎక్కువయ్యాయా అని తెదేపా అధినేత చంద్రబాబు ఆగ్రహించారు. విస్తృత సమావేశాలకే రానివారు.. ఇక తమ నియోజకవర్గాలకు ఏం చేస్తారని మండిపడ్డారు. తరచూ విదేశీ పర్యటనలు పెట్టుకునేవారు ఇక అక్కడే ఉండడం మంచిదని చురకలేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. దీనిపై ఆరాతీయగా.. కొందరు విదేశీ పర్యటనల్లో ఉన్నారని, మరికొందరు దైవదర్శనాలకు వెళ్లారనే సమాధానం వచ్చింది. మొత్తంగా ఆహ్వానితుల్లో 56 మంది రాకపోవడం, వారిలో 15మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో ఉండడంపైనా చంద్రబాబు అసహనం వెలిబుచ్చారు. ముగింపు ప్రసంగం సందర్భంగా ఆయన ఎమ్మెల్యేలు, ఎంపీలకు పలు అంశాలపై ఒకింత ఘాటు హెచ్చరికలు చేశారు. నియోజకవర్గాలకు దూరంగా ఉండడం సరికాదని, ఎమ్మెల్యేలు తమ తీరు మార్చుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమైతేనే భవిష్యత్తు ఉంటుందని గట్టిగా చెప్పారు. సమావేశానికి ఉదయం ఎంతమంది వచ్చారు? సంతకాలు పెట్టి ఎంతమంది వెళ్లిపోయారు? సమావేశం చివరివరకు ఎంతమంది ఉన్నారనే వివరాలు తన దగ్గర ఉన్నాయని చెప్పారు. తానా, ఆటా సమావేశాలకు వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్న వారి వివరాలూ తమవద్ద ఉన్నాయని చంద్రబాబు చెప్పారు. ఇంటింటి ప్రచారం నేపథ్యంలో మంత్రులను సమీక్షల నుంచి మినహాయిస్తున్నామని, నెలరోజులూ నియోజకవర్గంలోనే ఉండాలని ఆదేశించారు.

**ఎమ్మెల్యేలకు ఎందుకింత ఉదాసీనత?**

కొందరు ఎమ్మెల్యేల ఉదాసీన వైఖరిపై చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'కొంతమంది ఎమ్మెల్యేలు పాపులర్ అవుతున్నారు.. మరికొందరు పేరు తెచ్చుకోలేకపోతున్నారు. అయినా సమర్థించుకుంటున్నారు. సీరియస్‌గా పనిచేయట్లేదు. ఇవన్నీ ప్రజలు గమనిస్తారని గుర్తుంచుకోండి. నేనిచ్చిన సూచనలతో పనితీరు మార్చుకుంటే ఎమ్మెల్యేగా మళ్లీ గెలుస్తారు. లేదంటే మీ ఇష్టం.. అర్థం చేసుకుంటారనే స్పష్టంగా చెబుతున్నా. ఇక మొహమాటం ఉండదు' అని స్పష్టం చేశారు. 'క్షేత్రస్థాయిలో జనసేన, భాజపా శ్రేణులను సమన్వయం చేసుకోవాలి. నేను, పవన్‌కల్యాణ్ ఇచ్చిన పిలుపుతో ఓటు బదిలీ బాగా జరిగింది. ప్రతి నాయకుడు మూడు పార్టీలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి' అని సూచించారు.

**హాజరైన మంత్రులు, తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు**

అదీ లోకేశ్ పట్టుదల..

'సరిగా పనిచేయలేని నాయకులకు పార్టీకి గట్టి పట్టున్న నియోజకవర్గం ఇస్తే దాన్నీ చెడగొడతారు. ప్రజల్లో రాణించగలిగే నాయకులకు ఎలాంటి నియోజకవర్గం ఇచ్చినా.. తమకు అనుకూలంగా మలచుకుని విజయం సాధిస్తారు' అని చంద్రబాబు పేర్కొన్నారు. '2019 ఎన్నికల్లో విశాఖపట్నం నుంచి పోటీచేయాలని లోకేశ్‌కు చెప్పా. అయితే తాను మంగళగిరిలోనే పోటీచేస్తానని చెప్పారు. ఎన్నికలకు నెల ముందు అక్కడికి వెళ్లి పోటీచేసి కొద్దితేడాతో ఓటమిపాలయ్యారు. తర్వాత ఐదేళ్లూ అక్కడే కష్టపడ్డారు. రాష్ట్రంలోనే మూడో అతిపెద్ద మెజారిటీ సాధించారు. అదీ ఆయన పట్టుదల.. మొదటిసారి గెలిచిన వాళ్లు ఇలాగే పనిచేయాలి' అని సూచించారు.

**పక్కనుండే నలుగురినే ప్రోత్సహిస్తే.. నష్టమే**

కొంతమంది ఎమ్మెల్యేలు తమ చుట్టూ ఉండే నలుగురినే ప్రోత్సహిస్తున్నారని.. ఇది వారితోపాటు పార్టీకి కూడా నష్టం కలిగిస్తుందని చంద్రబాబు సూచించారు. 'వరసగా మూడుసార్లు మెజారిటీ తక్కువ వచ్చిన బూత్‌లలో ఎక్కువసార్లు ప్రచారం చేయాలి. ఇది మంచి ఫలితం ఇస్తుంది. పాపులారిటీ రేటింగ్ రిపోర్టు కూడా ఎమ్మెల్యేలకు ఇస్తాం' అని చంద్రబాబు చెప్పారు.

**ఏదైనా సమస్యలుంటే నాతో చెప్పండి.. బయట మాట్లాడొద్దు**

'ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులకు ఏదైనా సమస్యలుంటే నా దగ్గర చెప్పండి. వ్యక్తిగతంగా ఎవరూ బయట మాట్లాడొద్దు' అని చంద్రబాబు స్పష్టం చేశారు. 'అత్యవసరమైతే ఒక మెసేజ్ పెట్టండి. వెంటనే మాట్లాడతా. లేదంటే కలుస్తా. నేనిచ్చే సమయం, గౌరవం ఎవరూ ఇవ్వరు. ఎక్కడా దొరకదు. దాన్ని దుర్వినియోగం చేసుకుంటామంటే మీ ఇష్టం' అని చెప్పారు.

> **ప్రజలతో మమేకమైతేనే భవిష్యత్తు**
>
> **నా సూచనలు పాటిస్తే మళ్లీ ఎన్నికవుతారు.. లేదంటే ఇంటికే**
>
> **కొత్తగా ఎన్నికైన వాళ్లు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి**
>
> **జనసేన, భాజపా శ్రేణులతో సమన్వయం చేసుకోండి**

## పార్టీ నాయకులంతా ప్రతి గడపా తొక్కాల్సిందే



అమరావతి: కుటుంబ సాధికార సారథి(కేఎస్ఎస్) మొదలు పొలిట్‌బ్యూరో సభ్యుల వరకు పార్టీ నాయకులంతా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా నెల రోజులపాటు ఇంటింటికీ వెళ్లాల్సిందేనని, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించాలని విద్య, ఐటీశాఖల మంత్రి, తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో వేధింపులు, అక్రమ కేసుల్ని తట్టుకుని, పార్టీ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తల్ని విస్మరించవద్దని ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తల్ని విస్మరించకుండా ఉండేందుకే ప్రతి నియోజకవర్గానికీ పరిశీలకుల్ని నియమించామని తెలిపారు. ఆదివారం తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. "మనం ఇచ్చిన హామీలన్నీ పూర్తిచేశామని చెప్పట్లేదు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇప్పటికే మెజారిటీ హామీలు నెరవేర్చాం. తల్లికి వందనం అమలుచేశాం. పింఛను రూ.4వేలకు పెంచి ఇస్తున్నాం. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. అన్నక్యాంటీన్లు ప్రారంభించాం.. ఇలా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేస్తున్నాం" అని తెలిపారు. ఏడాది కాలంలో అమలుచేసిన కార్యక్రమాలపై ప్రాంతాల వారీగా కరపత్రాలు ముద్రించి పంపిస్తున్నామని, నియోజకవర్గం, గ్రామస్థాయిలో చేసిన అభివృద్ధిపై ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు కరపత్రాలు ముద్రించి.. రెండూ ప్రజలకు అందజేయాలని లోకేశ్ సూచించారు.

**అప్పట్లో 'కబ్' వ్యవస్థతో ప్రయోజనం లేదన్నాను**

"2024 ఎన్నికల్లో 94% సీట్లతో ప్రజలు గెలిపించారు. ఆ గెలుపు వెనుక మన కార్యకర్తల కష్టం చాలా ఉంది. నేను యువగళం పాదయాత్ర ప్రారంభించినప్పుడు కబ్ (క్లస్టర్, యూనిట్, బూత్) వ్యవస్థ ఏర్పాటుచేస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఇప్పటికే గ్రామ పార్టీ ఉందని, కబ్‌తో ఫలితం ఉండదని నేను చెప్పాను. చేసి చూపిస్తానని, దానివల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయో చూస్తారని అప్పట్లో చంద్రబాబు చెప్పారు. క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ వచ్చాకే పార్టీ మరింత బలోపేతమైంది. అనేక కార్యక్రమాలు చేయగలుగుతున్నాం"

## ఎమర్జెన్సీ పోరాట యోధుల్ని సదా స్మరించుకోవాలి

**123వ 'మన్‌కీ బాత్'లో ప్రధాని మోదీ**

**దేశంలో 95 కోట్ల మందికి సామాజిక రక్షణ**



దిల్లీ: దేశంలో ఎమర్జెన్సీ విధించినవారు రాజ్యాంగాన్ని హత్య చేసి, న్యాయవిభాగాన్ని కీలుబొమ్మగా మార్చుకోవాలని అనుకున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. నాటి నిర్బంధంపై పోరాడిన యోధులను కచ్చితంగా స్మరించుకోవాలని, అది రాజ్యాంగాన్ని కాపాడుకోడానికి మనల్ని ప్రేరేపిస్తుందన్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తవడాన్ని ఆదివారం నాటి 123వ 'మన్‌కీ బాత్'లో ప్రధాని ప్రస్తావించారు. ఎమర్జెన్సీపై గళమెత్తిన మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్‌రామ్‌ల ఆడియో ప్రసంగాలను కాసేపు వినిపించారు. భారత జనాభాలో దాదాపు 95 కోట్లమంది (64 శాతం) ఏదో ఒక సామాజిక రక్షణ పథకంతో లబ్ధి పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తెలిపిందని మోదీ చెప్పారు. 2015 నాటికి సామాజిక రక్షణ ఫలాలు కేవలం 25 కోట్లమందికి అందేవని గుర్తు చేశారు. ఇటీవల అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యావత్ ప్రపంచం జరుపుకొందని, అందరి జీవితాల్లో యోగా భాగమవుతోందని హర్షం వ్యక్తం చేశారు.

## వైద్య విద్యార్థుల స్టైపెండ్ 15 శాతం పెంపు



హైదరాబాద్: రాష్ట్రంలో యూజీ, పీజీ వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల స్టైపెండ్‌ను ప్రభుత్వం 15 శాతం పెంచింది. వైద్య ఆరోగ్య శాఖ ఈ మేరకు జీవో విడుదల చేసింది. పెంచిన ఈ భత్యం ఈ ఏడాది జనవరి నుంచే అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఈ పెంపుతో సీనియర్ రెసిడెంట్లు, సూపర్‌స్పెషాలిటీ కోర్సు చేసే వారికి ఇచ్చే గౌరవ వేతనం నెలకు రూ.లక్ష దాటింది. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా ఇంత మొత్తంలో భత్యం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తమ భత్యాలు 15 శాతం పెంచాలని లేని పక్షంలో జూన్ 30 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని జూనియర్ వైద్యులుప్రకటిం చారు. కోరినట్టుగా ప్రభుత్వం భత్యం పెంచడంతో సమ్మె యోచనను విరమిస్తున్నట్లు జూడాలు ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి దామోదర్ రాజనర్సింహను జూడాల సంఘం మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపింది.

## రామచందర్‌రావు, ఈటలలో ఒకరికి అవకాశం!





హైదరాబాద్: భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి తుది రేసులో ఇద్దరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌లలో ఒకరికి అవకాశం దక్కే వీలుందని విశ్వసనీయ సమాచారం. కాబోయే నూతన అధ్యక్షుడికి సోమవారం ఉదయం జాతీయ నాయకత్వం నుంచి ఫోన్ ద్వారా సమాచారం అందనున్నట్లు తెలిసింది. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం నియమితులైన ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే ఆదివారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ సోమవారం ఉదయం రానున్నారు. అధ్యక్ష ఎంపికలో కీలకమైన నామినేషన్ల ఘట్టం సోమవారం జరగనుంది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4 వరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. నామినేషన్ వేసేది ఒకరేనని తెలిసింది.

**ఎవరి ధీమా వారిదే**

రాష్ట్ర అధ్యక్ష పదవికి మొదటి నుంచి నాలుగైదు పేర్లు వినిపించినా.. ఆదివారం పార్టీ వర్గాల్లో ఇద్దరి పేర్లపై ప్రధానంగా చర్చ జరిగింది. జాతీయ నాయకత్వం కొద్ది రోజుల క్రితమే తెలంగాణలోని ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, రాష్ట్ర ముఖ్య నేతల అభిప్రాయాలను తీసుకొన్నట్టు తెలిసింది. సంఘ్ నేతలు, పార్టీలో ఆది నుంచి ఉన్న సీనియర్ నేతలు పలువురు రామచందర్‌రావు పేరును ప్రతిపాదించినట్లు సమాచారం. మరోవైపు ఈటల పేరు చాలా కాలంగా పరిశీలనలో ఉంది. బీసీ వర్గానికి అధ్యక్ష పదవిలో పార్టీ ప్రాధాన్యం ఇస్తుందన్న చర్చ నేపథ్యంలో అధిష్ఠానం బాధ్యతలు తనకే అప్పగిస్తుందని ఈటల గట్టి ధీమాతోనే ఉన్నారు. వీరిలో ఎవరి పేరును నాయకత్వం ప్రకటిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి పేరు ప్రకటించాక పార్టీ శ్రేణులు సంబరాలు ఘనంగా చేయాలని పార్టీ నిర్ణయించింది. ఎన్నిక నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలోని ఒక ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి పార్టీ శ్రేణులు సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర భాజపా ఇంఛార్జ్ అభయ్‌పాటిల్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు జి.మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జులై 1న ఎల్బీనగర్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడి పేరును పార్టీ అధికారికంగా ప్రకటించనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.



## 'నేనే భాజపా రాష్ట్ర అధ్యక్షుడినైతే'..

హైదరాబాద్: భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా తనను నియమించాలని కోరుతూ.. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విడుదల చేసిన ఓ వీడియో చర్చనీయాం శమవుతోంది. అందులో రాజాసింగ్ ఏమన్నారంటే.. 'నన్ను అధ్యక్షుడిగా చూడాలని చాలా మంది కార్యకర్తలు ఫోన్లు చేస్తున్నారు. అందుకే నాకో అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరుతున్నా. నన్ను నియమిస్తే.. పార్టీలో గోరక్షణ విభాగాన్ని ఏర్పాటు చేస్తా. గోరక్షణకు పాటుపడే కార్యకర్తలకు రక్షణగా నిలబడతా. భాజపా అవసరాన్ని గడపగడపకు చాటి చెబుతా. మనది హిందుత్వ, కాషాయ పార్టీ అని ప్రచా రం చేస్తా. మన ప్రభుత్వం వస్తే యోగి ఆదిత్య నాథ్ లా పనిచేస్తాం. ఎన్నికలకు ఆర్నెల్ల ముందే అభ్యర్థులను ప్రకటిస్తాం. అధ్యక్ష పదవి ఎవరికిచ్చినా అభ్యం తరం లేదు. వీఐపీలా ఉండే వారు కాకుండా.. హిందుత్వం కోసం పనిచేసే వ్యక్తినే నియమిస్తే బాగుంటుంది. రాజాసింగ్ అధ్యక్షుడు కావొద్దని అడ్డుకునే ఒక బృందం పనిచేస్తోంది' అంటూ ముగించారు.

# మావోయిస్టుల అడ్డాగా రాష్ట్రాన్ని మార్చొద్దు

**నిజామాబాద్**:నిజామాబాద్ కిసాన్ మహా సమ్మేళన్ సభలో అభివాదం చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా. వేదికపై ధన్‌పాల్ సూర్యనారాయణ, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్, కిషన్‌రెడ్డి, అర్వింద్, ఈట్ల రాజేందర్, పల్లె గంగారెడ్డి

ఇందూరు (నిజామాబాద్)లో పండించిన పసుపును విదేశాలకు ఎగుమతి చేసి విశ్వవ్యాప్తం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెప్పారు. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు ద్వారా రైతుల నాలుగు దశాబ్దాల కలను ప్రధాని మోదీ సాకారం చేశారన్నారు. మావోయిస్టులు ఆయుధాలు విడిచి జనజీవన స్రవంతిలో కలవాలంటూ హితవు పలికారు. 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని తుదముట్టిస్తామని పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని మావోయిస్టులకు అడ్డాగా మార్చొద్దని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నిజామాబాద్‌లో ఆదివారం జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కిసాన్ మహా సమ్మేళన్ సభలో ఆయన ప్రసంగించారు. "ఆయుధాలు చేతపట్టుకున్న వారితో చర్చలు జరపలేం. ఇది మా ప్రభుత్వ విధానం కాదు. వారు అడవుల్లో 40 వేల మంది ఆదివాసీలను హతమార్చారు. పోలీసులనూ చంపారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఆయుధాల్ని విడిచి లొంగిపోవాలి. ఏడాదిన్నరలో 2 వేల మందికిపైగా జనజీవన స్రవంతిలో కలిశారు. మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని కొందరు కాంగ్రెస్ నేతలు అంటున్నారు. మరి మావోయిస్టుల చేతిలో ప్రాణాలొదిలిన ఆదివాసీల కుటుంబాలకు మీరేం సమాధానం చెబుతారు? మావోయిస్టుల కారణంగా నిలిచిపోయిన అభివృద్ధి గురించి ఏం వివరణ ఇస్తారు?

**అవినీతి యథాతథం**

భారాస సర్కారు హయాంలో భారీ అవినీతి జరిగింది. ధరణి పోర్టల్, కాళేశ్వరం ప్రాజెక్టు, సింగరేణి, టీఎస్‌పీఎస్సీ తదితరాల్లో అవినీతి జరిగింది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. గతంలో కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి తెలంగాణ ఏటీఎంగా మారింది. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో దిల్లీకి ఏటీఎంగా తయారైంది. భారాస పోయి కాంగ్రెస్ వచ్చినా అవినీతి మాత్రం పోలేదు. తెలంగాణ యువత, దళితులు, మహిళలు, బడుగు బలహీనవర్గాలవారు డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని కోరుకుంటున్నారు. రానున్న కాలంలో తెలంగాణలో భాజపా అధికారంలోకి వస్తుంది. 2024లో మోదీ ఇచ్చిన హామీ మేరకు నిజామాబాద్ గడ్డపై జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేశాం. పసుపు ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతులకు ప్రత్యేక వ్యవస్థలు నెలకొల్పుతాం. నిజామాబాద్‌లో భారత్ ఎక్స్‌పోర్టు, భారత్ ఆర్గానిక్ లిమిటెడ్ శాఖలను ఏర్పాటు చేయనున్నాం. రైతులను అమెరికా, స్విట్జర్లాండ్, యూకే, ఆస్ట్రేలియా తదితర దేశాలకు పంపిస్తాం. వారు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే మా లక్ష్యంకేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. గతంలో ఎరువుల కొరతతో రైతులు అల్లాడేవారని, ఈ నేపథ్యంలో యూరియా కష్టాలు తీర్చేందుకు కేంద్రం రూ.3,500 బస్తాను రాయితీపై రూ.260కే అందిస్తోందని తెలిపారు. అయినా, తెలంగాణకు మోదీ ఏం ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారని, కాంగ్రెస్‌కు సాధ్యం కాని పసుపు బోర్డును నిజామాబాద్ రైతులకు వరంగా మోదీ మంజూరు చేశారని ఆయన చెప్పారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ పసుపు అర్వింద్‌గా మారారని చమత్కరించారు. తెలంగాణ ప్రజలు అందరికీ అవకాశం ఇచ్చారని, వచ్చే ఎన్నికల్లో భాజపాకు అవకాశం కల్పించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోరారు.

# కొత్త పన్ను విధానంలోనూ టాక్స్ తగ్గింపులు



పన్ను చెల్లింపుదారులు ఐటీ రిటర్న్లు దాఖలు చేసే ముందు అన్ని విషయాలు తెలుసుకోవాలి. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. అందుకోసం పన్ను తగ్గింపులు, మినహాయింపులు పొందొచ్చు. పాత పన్ను విధానంలో పన్ను తగ్గించుకునేందుకు ఎక్కువ వెసులుబాటు ఉండగా.. కొత్త పన్ను విధానంలో కూడా కొన్ని మినహాయింపులు పొందొచ్చు. అవేంటో తెలుసుకుందాం.

టాక్స్‌పేయర్లకు ప్రస్తుతం రెండు పన్ను విధానాలు అందుబాటులో ఉన్నాయి. పాత పన్ను విధానంలో మాత్రం పెద్దగా మార్పులు చేయట్లేదు. గత రెండు సార్లు బడ్జెట్ సందర్భంగా.. కొత్త పన్ను విధానంలోనే కీలక మార్పులు చేసింది. కేంద్ర బడ్జెట్ - 2023 సమయంలోనే డిఫాల్ట్‌గా కొత్త పన్ను విధానం ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. కావాలనుకుంటే.. పాత పన్ను విధానంలోకి కూడా మారేందుకు వెసులుబాటు ఉంటుంది. అయితే.. ఐటీ రిటర్న్లు డెడ్‌లైన్ ముగిసిన తర్వాత.. బిలేటెడ్ రిటర్న్లు సమయంలో మాత్రం కొత్త పన్ను విధానంలో ఐటీ రిటర్న్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. కొత్త పన్ను విధానంలో ప్రాథమిక పన్ను మినహాయింపు పరిమితి సహా ఇతర రాయితీల్ని పెంచడంతో పన్ను చెల్లింపుదారులకు మరింత ఆకర్షణీయంగా దీనిని మార్చింది. పాత పన్ను విధానంలోనే ఎక్కువగా టాక్స్ బెనిఫిట్స్ ఉండగా.. కొత్త పన్ను విధానంలోనూ కొన్ని మినహాయింపుల్ని క్లెయిమ్ చేసుకునేందుకు వీలుంది. అవేంటో ఇప్పుడు మనం చూద్దాం.అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వ పథకాలైనటువంటి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఈఎల్ఎస్ఎస్, కిసాన్ వికాస్ పత్ర, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి వాటిల్లో పన్ను తగ్గించుకునేందుకు కొత్త పన్ను విధానంలో ఛాన్స్ లేదు. అయితే ఇక్కడ బెనిఫిట్స్ మాత్రం పొందొచ్చు.

స్టాండర్డ్ డిడక్షన్ జీతం ద్వారా ఆదాయం అందుకుంటున్న ఉద్యోగులు, పెన్షనర్లు.. కొత్త పన్ను విధానంలో రూ. 75 వేల వరకు ప్రామాణిక తగ్గింపు పొందొచ్చు. నేరుగా ఈ మినహాయింపును క్లెయిమ్ చేసుకోవచ్చు. ఈ ప్రామాణిక తగ్గింపును ఆటోమేటిక్‌గా పరిగణనలోకి తీసుకుంటాయి. దీని కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన పని లేదు.ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ స్కీమ్ అకౌంట్‌కు.. సంస్థ యజమాని అందించే సహకారంపై కొత్త పన్ను విధానంలో మినహాయింపు పొందొచ్చు. ఈ మినహాయింపు సెక్షన్ 80 (2) కిందికి వస్తుంది. ప్రైవేట్ రంగ ఉద్యోగులు.. అతను లేదా ఆమె జీతంలో (బేసిక్ పే ప్లస్ డీఏ) గరిష్ఠంగా 10 శాతానికి సమానమైన మొత్తం క్లెయిమ్ చేసుకోవచ్చు. సాధారణంగా కాంట్రిబ్యూషన్లపై సెక్షన్ 80 కింద రూ. 1.50 లక్షలు, సెక్షన్ 80 (1) కింద రూ. 50 వేల వరకు మినహాయింపు లభిస్తుంది. ఇది కొత్త పన్ను విధానానికి అందుబాటులో లేవు.

అగ్నివీర్ అగ్నిపథ్ స్కీమ్ 2022 కింద నమోదు చేసుకున్న వ్యక్తులు.. అగ్నివీర్ కార్పస్ ఫండ్‌లో జమ చేసిన మొత్తంపై సెక్షన్ 10 కింద పన్ను మినహాయింపు ఉంటుంది. ఇందుకోసం సెక్షన్ 80 ప్రతిపాదించారు. ఆదాయపు పన్ను శాఖ ప్రకారం.. అగ్నివీర్ కార్పస్ ఫండ్‌కు చేసిన విరాళాలకు సమానంగా తగ్గింపు పొందొచ్చు. ఇది పాత, కొత్త పన్ను విధానాల్లో అందుబాటులో ఉంటుంది. వ్యాపార సంస్థలు.. బోర్డులోకి కొత్త ఉద్యోగుల్ని తీసుకున్నప్పుడు.. పన్ను తగ్గింపులకు ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ అనుమతిస్తుంది.

సీనియర్ సిటిజెన్స్- పాత పన్ను విధానంలో సీనియర్ సిటిజెన్స్‌కు కనీస ఆదాయ మినహాయింపు పరిమితి రూ. 3 లక్షలు కాగా.. సూపర్ సీనియర్ సిటిజెన్స్‌కు రూ. 5 లక్షలు పరిమితిగా ఉంది. ఇక కొత్త పన్ను విధానంలో ఇది రూ. 7 లక్షలుగా ఉంది.




## ఇన్వెస్టర్లను ముంచేసిన 4 టాటా స్టాక్స్..

భారతదేశంలో మార్కెట్ విలువ పరంగా అతిపెద్ద సంస్థల్లో టాటా గ్రూప్ ముందువరుసలో ఉంటుంది. టాటా గ్రూప్ కింద డజనుకుపైగా కంపెనీలు స్టాక్ మార్కెట్లో లిస్టయి ఉన్నాయి. ఆ తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్ వంటివి ఉంటాయని చెప్పొచ్చు. అయితే.. కొన్నేళ్లుగా మల్టీబ్యాగర్ రిటర్న్లు అందిస్తున్న టాటా గ్రూప్ స్టాక్స్.. ఈ ఏడాదిలో అంతలా రాణించలేదు. పైగా 4 స్టాక్స్ ఇన్వెస్టర్లకు నష్టాల్ని మిగిల్చాయి.

టాటా గ్రూప్ స్టాక్స్.. కొన్నాళ్లుగా ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్లు అందించాయి. టాటా గ్రూప్ మార్కెట్ విలువ రూ. 34 లక్షల కోట్లకుపైగా ఉంది. భారత్‌లో మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా అతిపెద్ద సంస్థ ఇదే. కంపెనీల పరంగా చూస్తే రిలయన్స్ ఇండస్ట్రీస్ అగ్రస్థానంలో ఉంది. టాటా గ్రూపులో చాలా కంపెనీలు ఇటీవలి కాలంలోనే ఎక్కువగా రాణించాయని చెప్పొచ్చు. అయితే 2024లో మళ్లీ కొన్ని స్టాక్స్ నష్టాల్నే అందించాయి. టాటా గ్రూప్ నుంచి 4 స్టాక్స్..2024లో కనీసం 15 శాతం నష్టపోయాయి. అత్యధికంగా నష్టపోయిన స్టాక్, ఇన్వెస్టర్లకు నష్టాల్ని మిగిల్చిన స్టాక్ టాటా టెక్నాలజీస్. తర్వాత ఇదే లిస్టులో టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, టాటా ఎల్క్సీ, టాటా టెలిసర్వీసెస్ (మహారాష్ట్ర) వంటివి ఉన్నాయి.టాటా టెక్నాలజీస్ 2023లోనే స్టాక్ మార్కెట్లలో లిస్టయింది. ఇది లిస్టింగ్‌తోనే మల్టీబ్యాగర్ రిటర్న్లు ఇచ్చింది. 140 శాతానికిపైగా ప్రీమియం నమోదు చేయగా.. మళ్లీ అప్పర్ సర్క్యూట్లు కొట్టి లిస్టింగ్ రోజే ఆల్ టైమ్ గరిష్ఠాల్ని తాకింది. అక్కడి నుంచి మళ్లీ పడిపోతూ వచ్చింది. ఈ క్రమంలోనే 2024లో ఈ స్టాక్ 23 శాతం తగ్గింది. ఈ స్టాక్ గరిష్ఠ విలువ అయిన రూ. 1217.95 కు 26 శాతం దూరంలో ఉంది. ఈ షేరు ధర ఇప్పుడు రూ. 899.95 గా ఉంది.

టాటా గ్రూప్ నుంచి టాటా టెక్ తర్వాత ఇన్వెస్టర్లకు ఎక్కువ నష్టాల్ని మిగిల్చింది టాటా ఎల్క్సీ. ఇది 2024 సంవత్సరంలో 22 శాతం తగ్గింది. 52 వారాల గరిష్ఠ ధర నుంచి 24 శాతం దూరంలో ఉంది. ఇది రూ. 6870 గా ఉంది. టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్ షేరు ధర కూడా ఈ సంవత్సరంలో 15 శాతం పతనమైంది. ఈ స్టాక్ కూడా 52 వారాల గరిష్ఠ ధర నుంచి చూస్తే 32 శాతం దూరంలో ఉండటం గమనార్హం. 2014-19 మధ్యలో టాప్ 100 వెల్త్ క్రియేటర్స్ లిస్టులో టాటా కన్జూమర్ కూడా ఉండటం విశేషం. ఈ స్టాక్ ధర రూ. 906.90 వద్ద ఉంది. టాటా టెలిసర్వీసెస్ స్టాక్ కూడా ఇదే విధంగా 15.5 శాతం తగ్గింది. ఈ షేరు ధర రూ. 76.70 గా ఉంది.

## ఎప్పుడెప్పుడు విత్ డ్రా చేయొచ్చు?



సంఘటిత రంగంలో పనిచేసే ఉద్యోగులకు పీఎఫ్ అకౌంట్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఈపీఎఫ్ ఫండ్స్ అనేది రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఉద్దేశించిందే అయినప్పటికీ.. మధ్యలో కొన్ని అవసరాలకు కొంత మొత్తంలో డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. విద్య, వైద్యం, వివాహం, ఇల్లు నిర్మాణం వంటి సందర్భాల్లో పాక్షికంగా క్యాష్ విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎప్పుడెప్పుడు.. ఎంత తీసుకోవచ్చనేది ఇప్పుడు చూద్దాం.

ఎప్పుడెప్పుడు డబ్బులు తీసుకోవచ్చు.. ఎంతొస్తాయి. ఇలా క్లారిటీ ఉందా.? పీఎఫ్ గురించి అన్ని వివరాలు తెలుసుకోవాలి. అన్నింటిపై అవగాహన పెంచుకోవాలి. సంఘటిత రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పీఎఫ్ ఖాతా ఉంటుంది. దీనిని ఈపీఎఫ్ఓ నిర్వహిస్తుంటుంది. కంపెనీ ప్రతి నెలా మీ జీతంలో నుంచి 12 శాతం పీఎఫ్ అకౌంట్లో వేస్తుంది. కంపెనీ కూడా ఇంతే మొత్తం యాడ్ చేయాలి. ఇందులో పీఎఫ్ అకౌంట్లోకి 3 శాతానికిపైగా వెళ్తుంది. మరో 8 శాతానికిపైగా ఈపీఎస్ అకౌంట్లో యాడ్ అవుతుంది. ఇక ప్రతి ఆర్థిక సంవత్సరం చివర్లో.. పీఎఫ్ నిధులపై కేంద్రం వడ్డీ అందిస్తుంది. ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ వస్తుంది.ఈపీఎఫ్‌లో జమవుతున్న నగదు మొత్తం.. రిటైర్మెంట్ కోసం ఉద్దేశించిందే అయినప్పటికీ చందాదారులు కొన్ని సందర్భాల్లో పూర్తిగా లేదా పాక్షికంగా నగదు విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తోంది. వైద్య చికిత్సలు, ఇంటి రెనోవేషన్, వివాహం, చదువులు వంటి సందర్భాల్లో ఈ నిధుల నుంచి డబ్బులు తీసుకోవచ్చు. దీని గురించి చూద్దాం. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ విత్‌డ్రా కోసం మీ దగ్గర యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్ ఉండాలి. ఇది యాక్టివేషన్లో ఉండాలి. కేవైసీ పూర్తి చేసి ఉండాలి. ఇ- నామినేషన్ ఫైల్ చేసి ఉండాలి. మొబైల్ నంబర్ కూడా అప్డేట్‌లో ఉండాలి. ఆధార్ సీడింగ్ పూర్తి చేసి ఉండాలి. ఇవన్నీ కచ్చితంగా ఉంటేనే.. విత్‌డ్రా కుదురుతుంది. ఆఫ్‌లైన్‌లో అయితే నేరుగా ఈపీఎఫ్ఓ కార్యాలయానికి వెళ్లి ఫారం నింపి.. రిలేటెడ్ డాక్యుమెంట్స్ సమర్పించి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

ఉద్యోగం నుంచి రిటైర్ అయినప్పుడు.. రెండు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉన్నప్పుడు పూర్తి మొత్తం విత్‌డ్రా చేసుకోవచ్చు. రిటైర్మెంట్ కంటే ముందే ఉద్యోగి మరణిస్తే.. కుటుంబసభ్యులు పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు.

## మళ్లీ షాకిస్తున్న బంగారం ధరలు..

భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా భారతీయ మహిళలు.. పెళ్లిళ్లు, పండగలు, ఇతర వేడుకల సమయాల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఈ క్రమంలో డిమాండ్ కూడా ఉంటుంది. అయితే బంగారం ధరలే తరచుగా మారుతుంటాయి. ఇది అంతర్జాతీయ విపణికి అనుగుణంగా ట్రేడవుతుంటుందని చెప్పొచ్చు. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. అక్కడ తగ్గితే ఇక్కడా తగ్గుతుంది. అంతర్జాతీయ మార్కెట్లో, అదే విధంగా బంగారం, వెండి రేట్లు ఇప్పుడు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఇటీవల యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వరుసగా మూడో సారి వడ్డీ రేట్లను తగ్గించినప్పటి నుంచి.. గోల్డ్ రేట్లు అంతలా తగ్గట్లేదు. ఈ క్రమంలోనే ఇప్పుడు వరుసగా 3 రోజుల్లో స్వల్పంగా పెరుగుకుంటూ వచ్చాయి.ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చూస్తే పసిడి ధర ఒక్కరోజు రూ. 250 పెరిగి 22 క్యారెట్లపై తులం రూ. 71,500 వద్ద కొనసాగుతోంది. అంతకుముందు కూడా వరుసగా రెండు రోజుల్లో రూ. 250, రూ. 100 చొప్పున పెరిగింది. ఇక 24 క్యారెట్ల బంగారం ధర విషయానికి వస్తే.. రూ. 270 పెరగడంతో ప్రస్తుతం 10 గ్రాములకు రూ. 78 వేలు పలుకుతోంది. ఇక్కడ దీనికి ముందు రెండు రోజులు రూ. 280, రూ. 100 చొప్పున పెరిగాయి. ఇదే సమయంలో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో కూడా గోల్డ్ రేట్లు పెరిగాయి. ఒక్కరోజే రూ. 250 పెరగడంతో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర తులం రూ. 71,650 కి చేరింది. 24 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములు రూ. 78,150 వద్ద ఉంది.

## మస్క్, ట్రంప్ మద్దతుదారుల మధ్య చిచ్చు..!



నవంబరులో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. తొలిసారి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు కంటే ఇప్పుడు వారి పట్ల సానుకూలత ప్రదర్శిస్తున్నట్టు అవగతమవుతోంది. చట్టబద్ధమైన వలసలకు మస్క్ మద్దతు ఇస్తుంటే.. రిపబ్లికన్ పార్టీలోని ట్రంప్ మద్దతుదారులు దీన్ని వ్యతిరేకిస్తున్నారు.

ఇమ్మిగ్రేషన్ అంశం అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పార్టీ... ఎలాన్ మస్క్ మధ్య చిచ్చు రేపుతోంది. చట్టబద్ధమైన వలసలకు మస్క్ మద్దతు ఇస్తుంటే.. రిపబ్లికన్ పార్టీలోని ట్రంప్ మద్దతుదారులు అమెరికా ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి ఉన్నారు. దాంతో వివాదం మొదలైంది. ఈక్రమంలో ఎలాన్ మస్క్ ఎక్స్ (ట్విట్టర్)లో పెట్టి పోస్ట్ మరింత అగ్గి రాజేసింది. ధిక్కరించే మూరు?లను రిపబ్లికన్ పార్టీ నుంచి తొలగించాలని ఘాటుగా ట్వీట్ చేశారు. అమెరికాకు 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

ఈ క్రమంలో తన కార్యవర్గంలోకి పలువుర్ని తీసుకుంటున్నారు. వీరిలో భారతీయ అమెరికన్లు సైతం ఉన్నారు. ఇప్పటివరకు ఐదుగురు భారతీయులను తన యంత్రాంగంలో నియమించారు. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శ్వేతసౌధం సీనియర్ పాలసీ సలహాదారుగా శ్రీరామ్ కృష్ణన్‌ను ఎంపిక చేయడం విమర్శలకు దారితీసింది. నైపుణ్యం కలిగిన విదేశీ వృత్తినిపుణుల కోసం గ్రీన్‌కార్డుల విషయంలో ఉన్న పరిమితులను ఎత్తివేయాలని గతంలో శ్రీరామ్ డిమాండ్ చేశారు. దీంతో శ్రీరామ్ నియామకాన్ని ట్రంప్ మద్దతుదారుల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది.

దక్షిణాఫ్రికా పౌరుడైన ఎలాన్ మస్క్.. అమెరికాకు హెచ్-1బీ వీసాపై వలస వచ్చారు. ప్రతిభ ఎక్కడున్నా దానిని అందిపుచ్చుకోవాలని ఎప్పుడూ అంటూ ఉంటారు. "మీ టీమ్ విజయం సాధించాలంటే.. అద్భుతమైన ప్రతిభావంతులు ఎక్కడున్నా మన టీమ్‌లో చేర్చుకోవాలి" అని ఓ సందర్భంలో అన్నారు. భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి సైతం మస్క్ వాదనను సమర్థిస్తారు. భారత్ నుంచి వలసవచ్చిన కుటుంబంలో జన్మించిన ఆయన... అమెరికా సంస్కృతిలో ఉన్న లోపాలను ఎత్తి చూపారు. లోటుపాట్లు ఉన్న ఈ కల్చర్ అత్యుత్తమ ఇంజినీర్లను తయారుచేయడం లేదని.. అందు కారణంగా దిగ్గజ సంస్థలన్నీ విదేశాల నుంచి నైపుణ్యం కలిగిన వ్యక్తులను నియమించ కుంటున్నాయనే అర్థంలో విమర్శలు చేశారు. అయితే, రిపబ్లికన్ పార్టీకి చెందిన సౌత్ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హేలీ భిన్నంగా స్పందించారు. 'నేను సౌత్ కరోలినా గవర్నర్‌గా ఉన్నప్పుడు నిరుద్యోగిత రేటు 11 నుంచి 4 శాతానికి తగ్గిపోయింది.. విదేశీ ఉద్యోగులకు బదులు పెట్టుబడులను మాత్రమే ఆహ్వానించాం కాబట్టే అది సాధ్యమైంది... కొత్త ఉద్యోగాల కోసం నైపుణ్య శిక్షణ ఇవ్వడం వల్ల ఇప్పుడు విమానాలు, ఆటోమొబైల్ రంగాల్లో రాణిస్తున్నారు. సాంకేతికంగా బలోపేతం చేయాలని అనుకుంటే ముందు విద్యా రంగంపై దృష్టిపెట్టాలి.. అంతేగానీ అమెరికన్లను తక్కువ అంచనా వేయొద్దు' అని రామస్వామి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎలాన్ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కాగా, ఇమ్మిగ్రేషన్‌పై ట్రంప్ అస్థిరమైన వైఖరి గందరగోళానికి గురిచేస్తోంది. మొదటిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హెచ్-1బీ వీసాలపై కఠిన ఆంక్షలు విధించారు. అయితే, ఇటీవల ఆయన ప్రకటనలు చూస్తే వలసదారుల విషయం ఆయన సానుకూల వైఖరి ప్రదర్శిస్తున్నట్టు అర్థమవుతోంది. ఈ ఏడాది ఆరంభంలో పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో.. అమెరికా యూనివర్సిటీలు విదేశీ గ్రాడ్యుయేట్‌లకు గ్రీన్ కార్డ్‌లను మంజూరు చేయడానికి మద్దతు ఇచ్చారు. దీంతో ఇమ్మిగ్రేషన్ విధానంలో అనిశ్చిత నెలకుంది.

## డ్రెస్ కోడ్ లేదని ఊడిన యువతి జాబ్..

**ఆమెకు రూ.32 లక్షలు చెల్లించాలని కంపెనీకి ఆదేశాలు**

డ్రెస్ కోడ్ పాటించకపోవడం ఆ యువతి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. స్పోర్ట్ షూ వేసుకెళ్లినందుకు గాను ఆ యువతిని ఆ కంపెనీ ఉద్యోగం నుంచి తొలగించింది. అయితే అందరిలా ఆ యువతి ఆ ఉద్యోగం వదిలేసి.. మరో జాబ్ చూసుకోలేదు. తనను ఉద్యోగం నుంచి అన్యాయంగా తొలగించారని.. న్యాయపోరాటం చేసింది. చివరికి అందులో విజయం సాధించడంతో.. ఆ కంపెనీకి షాక్ తగిలింది. ఆ యువతికి పరిహారం కింద రూ.32 లక్షలు చెల్లించాలని ఉద్యోగ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసింది.

ప్రైవేటు ఉద్యోగాలు అంటే ఎప్పుడు ఉంటాయో ఎప్పుడు పోతాయో తెలియదు. మనకు నచ్చకపోయినా, కంపెనీకి నచ్చకపోయినా.. ఉద్యోగం పోయేది మనదే. ఇది అందరు ప్రైవేటు ఉద్యోగులకు తెలిసిందే. అయితే కొన్ని కంపెనీల్లో ఉండే రూల్స్ అండ్ కండీషన్స్ చాలా కఠినంగా ఉంటాయి. వాటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అలా కాదని ఎవరైనా గీత దాటితే మాత్రం వేటు తప్పదు. ఇక ఒక యువతికి మాత్రం ఊహించని అనుభవం ఎదురైంది. ఉద్యోగంలో చేరిన కొత్తలోనే ఆ యువతి నిబంధనలు పాటించడం లేదంటూ సదరు కంపెనీ ఆమె ఉద్యోగాన్ని ఊడగొట్టింది. దీంతో షాక్ అయిన ఆ యువతి.. ఉద్యోగ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. ఆమెకు అక్కడ న్యాయం దొరికింది. ఆమెను ఉద్యోగం నుంచి అకారణంగా తీసేశారని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్ ఆ యువతికి పరిహారం అందించాలని కంపెనీని ఆదేశించింది.

లండన్‌లో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆఫీస్‌లో డ్రెస్ కోడ్ పాటించలేదని ఓ మహిళను ఉద్యోగం నుంచి తొలగించిన ఘటనలో ఓ కంపెనీకే పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఉద్యోగం నుంచి ఆమెను అవసరంగా తొలగించాలని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్.. ఆమెకు పరిహారంగా 30 వేల పౌండ్లు అంటే మన భారత కరెన్సీలో ఏకంగా రూ.32.20 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. ఎలిజబెత్ బెనాస్సీ అనే 18 ఏళ్ల యువతి 2022లో లండన్‌లోని మ్యాక్సిమస్ యూకే సర్వీసెస్‌లో ఒక ఉద్యోగానికి ఎంపికైంది.

అయితే ఆమె ఉద్యోగంలో చేరిన కొన్ని రోజులకే ఆమె డ్రెస్ కోడ్ పాటించకుండా.. ఆఫీస్‌కు స్పోర్ట్స్ షూ వేసుకు వచ్చిందని గుర్తించిన యాజమాన్యం.. ఆమెను ఉద్యోగం నుంచి తొలగించింది. దీంతో ఆమె ఉద్యోగ ట్రిబ్యునల్‌కు వెళ్లి తన గోడును వెళ్లబోసుకుంది. అయితే ఆ కంపెనీకి డ్రెస్ కోడ్ ఉందని తనకు సమాచారం తెలియదని సదరు యువతి పేర్కొంది. అంతేకాకుండా తెలియకుండా తాను స్పోర్ట్స్ షూ వేసుకుని ఆఫీస్‌కు వెళ్లినందుకు అందులోని ఓ మేనేజర్ తనను తీవ్రంగా అవమానించారని తెలిపింది.

అయితే ఎలిజబెత్ బెనాస్సీ చేసిన ఆరోపణలను సదరు కంపెనీ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము నిబంధనలను అతిక్రమించి ఎలాంటి తప్పు చేయలేదని ఆ కంపెనీ పేర్కొంది. ఇరువైపులా వాదనలు విన్న ఉద్యోగ ట్రైబ్యునల్ ఎలిజబెత్ బెనాస్సీకే మద్దతుగా తీర్పును వెలువరించింది.

ఈ క్రమంలోనే అకారణంగా ఉద్యోగం తొలగించినందుకు.. ఆమెకు రూ.32 లక్షలు పరిహారం ఇవ్వాలని తెలిపింది. అయితే ఆ యువతి ఉద్యోగానికి కొత్త అని.. డ్రెస్ కోడ్ గురించి ఆమెకు పూర్తిగా తెలియకపోవచ్చని పేర్కొంది. అది పొరపాటుగా భావించి.. ఆమెకు మరో అవకాశం ఇవ్వకుండా అన్యాయంగా ఉద్యోగం నుంచి తీసేయడం తప్పు అని ఉద్యోగ ట్రైబ్యునల్ వెల్లడించింది.

## 30 సెకన్లలోనే షాపింగ్ మాల్‌ను ఖాళీ చేసిన కస్టమర్లు..

షాపింగ్ మాల్స్‌లో ఏమైనా ఆఫర్లు ఉన్నాయని తెలిస్తే చాలు అంతా ఎగబడుతుంటారు. ఉదయం నుంచే అక్కడ పడిగాపులు కాస్తూ అందరికంటే ముందు అన్నీ కొనేయాలనుకుంటారు. అలాగే అనుకున్నారు అక్కడి యువత. స్థానికంగా ఉన్న ఓ షాపింగ్ మాల్‌లో భారీ ఆఫర్ ప్రకటించగా.. ఒక్కసారిగా వందలాది మంది షాపులోకి చొరబడ్డారు. కేవలం 30 సెకన్లలోనే షాపు మొత్తాన్ని ఖాళీ చేశారు. అయితే ఆ సమయంలో తొక్కిసలాట కూడా జరిగింది కానీ అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ జరగలేదు.

పండుగలు, పబ్బాలు వస్తున్నాయంటే చాలు అనేక షాపింగ్ మాల్స్ అదిరిపోయే ఆఫర్లు పెడుతూ కస్టమర్లను ఆకర్షిస్తుంటారు. వాటిని అందిపుచ్చుకోవడానికి ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలి వెళ్తూ.. రచ్చ రచ్చ చేస్తుంటారు. ఎంత మంది ఉన్నా సరే తోసుకుంటూ వెళ్లి మరీ నచ్చినవి కొనుక్కుంటారు. అంత మందిలో తమకు ఏమైనా అవుతుందన్న భయం కంటే కూడా.. ఆఫర్ ఎక్కడ మిస్ అయిపోతామేనని ఎక్కువగా జంకుతుంటారు. సేమ్ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది ఆస్ట్రేలియాలో. కాకపోతే గంటల తరబడి వేచి చూడకుండా అర నిమిషంలోనే ఆ షాపును మొత్తం ఖాళీ చేసేశారు.

ఆస్ట్రేలియా పెర్త్‌లోని "స్ట్రీట్ ఎక్స్" షాపు యజమాని డేనియల్ బ్రాడ్ షా.. ప్రతీ పండుగకు అదిరిపోయే ఆఫర్ ప్రకటిస్తూ.. వినియోగదారులను ఆకర్షిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆయన పెట్టే ఆఫర్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆ షాపింగ్ మాల్‌లో ఎప్పుడు, ఎలాంటి ఆఫర్ పెట్టిన అక్కడి ప్రజలు అస్సలే మిస్ చేసుకోరు. అయితే క్రిస్మస్,



బాక్సింగ్ డే సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ రోజు డేనియల్ బ్రాడ్ షా.. ఓ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు.

ఆఫర్ అనగానే తక్కువ ధరకే వస్తువులన్నీ ఇస్తున్నారేమో అనుకుంటున్నారేమో అంతకు మించిన ఆఫర్ ఇది. ఎవరికి నచ్చిన వస్తువులు వాళ్లు తీసుకుని డబ్బులు కట్టకుండానే ఇంటికి వెళ్లిపోవచ్చు. డేనియల్ బ్రాడ్ షా ప్రకటించిన ఈ ఆఫర్ తెలుసుకున్న ప్రజలు ఉదయమే ఆ షాపింగ్ మాల్ వద్దకు వచ్చారు. వారందరినీ వీధి చివరన నిలబెట్టిన డేనియల్ బ్రాడ్ షా.. షాపింగ్ మాల్ ఓపెన్ చేయగానే వెళ్లమన్నారు. దీంతో వాళ్లంతా ఒక్కసారిగా పరుగులు పెట్టారు. ఈక్రమంలోనే తొక్కిసలాట కూడా జరిగింది. అనేక మంది కింద పడిపోయారు. అయినా అదేం పట్టించుకోకుండా వెంటనే లేచి షాపులోకి పరుగులు పెట్టారు.

కేవలం అర నిమిషంలోనే అక్కడి ప్రజలంతా ఆ బట్టల దుకాణాన్ని ఖాళీ చేశారు. అనేక రకాల బట్టలతో పాటు మరెన్నో వందల వస్తువులను దోచేశారు. కేవలం 30 సెకన్లలోనే షాపు ఖాళీ అవ్వడం చూసి యజమాని డేనియల్ బ్రాడ్ షా కూడా షాక్ అయ్యారు. ఇదిలా ఉండగా.. అంతమంది ప్రజలు షాపు ముందు ఉండడం చూసిన పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఏమైందని ప్రశ్నించగా.. డేనియల్ ప్రకటించిన ఆఫర్ గురించి తెలుసుకున్నారు. తొక్కిసలాట జరిగిందని గుర్తించి.. డేనియల్‌ను విచారించారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పగా పోలీసులు వెనుదిరిగారు.

ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. నెటిజెన్లు షాక్ అవుతున్నారు. రేయ్ ఎవర్రా మీరంతా అని కొందరు, ఆస్ట్రేలియాలో కరువ్ బ్యాచ్ అంటూ మరికొందరు తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. ఓ నెటిజెన్ అయితే.. ఆఫర్ అంటే చాలు ఇండియా అయినా ఇంకేదేశమైనా ఇలాగే మారిపోతుందంటూ రాసుకొచ్చారు.

**ఆస్ట్రేలియా పెర్త్‌లోని "స్ట్రీట్ ఎక్స్" షాపు యజమాని డేనియల్ బ్రాడ్ షా.. ప్రతీ పండుగకు అదిరిపోయే ఆఫర్ ప్రకటిస్తూ.. వినియోగదారులను ఆకర్షిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆయన పెట్టే ఆఫర్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆ షాపింగ్ మాల్‌లో ఎప్పుడు, ఎలాంటి ఆఫర్ పెట్టిన అక్కడి ప్రజలు అస్సలే మిస్ చేసుకోరు. అయితే క్రిస్మస్, బాక్సింగ్ డే సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ రోజు డేనియల్ బ్రాడ్ షా.. ఓ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు.**

# మీ పిల్లలు మొండిగా తయారయ్యారా..






మూడు నాలుగేళ్లు వచ్చేవరకూ పిల్లలు చేసే పనులన్నీ ముద్దు ముద్దుగా అనిపిస్తాయి. అయితే ఆ తర్వాత అలానే గారాబం చేస్తుంటే.. వాళ్లు చేసే పనులు మితిమీరుతుంటాయి. చెప్తే వినకపోవడం, మంచి మాటలు చెవికెక్కించుకోకపోవడం, వాళ్లు చెప్పేది-చేసేదే కరక్ట్ అన్న ధోరణి కనిపిస్తుంటుంది. ఇలానే కొనసాగితే.. భయపెట్టినా.. కొట్టినా మాట వినరు. పిల్లలు మొండిగా ఉంటే.. ప్రత్యక్షంగా వాళ్లే కాదు.. పరోక్షంగా తల్లిదండ్రులూ ఇబ్బందిపడాల్సి ఉంటుంది. మీ పిల్లలు మొండిగా ప్రవర్తిస్తుంటే.. ఎలా కంట్రోల్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం. అతి గారాబం వద్దు.. చాలా మంది తల్లిదండ్రులు పిల్లలు కోరిందల్లా ఇస్తూ ఉంటారు, ఏం చేసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తుంటారు. అయితే ఈ అతిగారాబమే వాళ్లను మొండిగా తయారు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మీ పిల్లలకు అవసరమైన వస్తువులైతే.. స్థోమతకు తగ్గట్లు కొనివ్వండి. లేదంటే నో చెప్పడానికి వెనుకాడొద్దు. దానికి కారణం కూడా వాళ్లకు అర్థం అయ్యేట్లు చెప్పండి.

ఆ కోపం వారిపై వద్దు.. ఆఫీస్ సమస్యలు, కుటుంబ సమస్యల కారణంగా తలెత్తే ఒత్తిళ్లను పిల్లలపై చూపే పేరెంట్స్ చాలామందే ఉంటారు. దీనివల్ల పిల్లల మనసు ఎంతో నొచ్చుకుంటుంది. మీ కోపం పిల్లల మనసులో నెగటివ్ ప్రభావం చూపుతుంది. ఇది వారికి క్రమంగా మ్నొండిగా మారుస్తుంది.

కొట్టొద్దు.. పిల్లల ప్రవర్తన ఒక్కోసారి మనకు నచ్చకపోవచ్చు. అలాంటప్పుడు వారిని తిట్టో, కొట్టో మార్చుకోవచ్చునుకుంటారు చాలామంది తల్లిదండ్రులు. నిజానికి దీనివల్ల వాళ్లు మరింత మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి మీరే ఓపిక వహించి వారికి విషయాన్ని సున్నితంగా వివరించాలి. ప్రేమగా చెప్పండి.. క్రమశిక్షణ పేరుతో ప్రతి చిన్నదానికీ పిల్లలకు పనిష్మెంట్ ఇవ్వడం మంచిది కాదు. అది వారిలో మొండితనాన్ని పెంచుతుంది. తల్లిదండ్రులేది చెప్పినా దానికి వారు వ్యతిరేకంగా ఆలోచిస్తారు. మంచి ప్రవర్తన, సమయపాలనపై అవగాహన కలిగించాలి. ప్రేమగా, మృదువుగా మాట్లాడితేనే పిల్లలు వింటారు. తప్పుఒప్పులు వివరించండి.. పిల్లల ప్రవర్తన ఒక్కోసారి మనకు నవ్వు తెప్పిస్తుంటుంది. ముఖ్యంగా వాళ్లకు తెలియక చేసిన కొన్ని తప్పులు సరిదిద్దడానికి బదులు మనం నవ్వామంటే.. వాళ్లు అదే కరెక్ట్ అనే భావనలోకి వెళ్లిపోతారు. కాబట్టి తప్పొప్పుల గురించి వారికి నెమ్మదిగా వివరించి చెప్పాలి.

# అన్‌వాంటెడ్ హెయిర్‌ని దూరం చేసే ప్యాక్







అందంగా ఉండడమంటే ఎవరికి ఇష్టముండదు చెప్పండి. స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. చర్మాన్ని కాపాడుకోవాలంటే మంచి పోషకాహారం తీసుకోవాలి. వయసు పెరిగే కొద్దీ చాలా మందికి కొన్ని సమస్యలు వస్తాయి. హార్మోన్ల మార్పుల కారణంగా ముఖంపై అవాంఛిత రోమాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా ఆడపిల్లల్లో ఇది చాలా ఇబ్బందిగా ఉంటుంది. వీటిని తీసుకునేందుకు లేజర్ ట్రీట్‌మెంట్ తీసుకోవడం చేస్తుంటారు. అయితే, ఇది ఖర్చుతో కూడుకున్న పని. ఎలాంటి ఖర్చులేకుండా కొన్ని టిప్స్ పాటించడం వల్ల అవాంఛిత రోమాలు దూరమవుతాయి.

ఓట్స్‌తో.. ఓట్స్ కూడా స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. ఇది స్కిన్‌ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంతో పాటు మురికిని తొలగిస్తుంది. పండ్లలోని అనేక భాగాలు చర్మ సంరక్షణకు చాలా ముఖ్యమైనవి. ఓట్స్ 2 టేబుల్ స్పూన్ల పరిమాణంలో తీసుకుని పొడి చేయాలి. ఇందులో అరటిపండుని గుజ్జులా చేయాలి. ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల బాగా మసాజ్ చేయాలి. ఆరిన తర్వాత క్లీన్ చేయాలి.

తెల్లసొన, బియ్యం పిండి.. కోడిగుడ్డులో తెల్లసొన, బియ్యంపిండి చర్మ సంరక్షణకు చాలా మంచిది. ఓ చిన్న గిన్నెల్లో గుడ్డుని పగులగొట్టండి. అందులో తెల్లసొన తీసి అందులోని బియ్యంపిండిని కలపండి. పేస్టులా చేసి ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి...

నిమ్మ.. అవాంఛిత రోమాలు దూరం చేయడంలో నిమ్మ బాగా హెల్ప్ చేస్తుంది. ముందుగా రెండు టేబుల్ స్పూన్ల చక్కెర, నిమ్మరసం బాగా కలపాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని సుమారు మూడు నిమిషాలు వేడి చేసి కొద్దిగా నీరు పోసి కలపండి. ఇది మందంగా ఉంటే మరింత నీరు పోసి వ్యాక్స్‌లా చేయండి. దీనిని గోరువెచ్చగా ఉన్నప్పుడే ముఖానికి అప్లై చేయాలి వాక్సింగ్ స్ట్రిప్స్ దానిపై పెట్టి ప్రెస్ చేసి ఒకేసారి లాగండి. ఇది జుట్టు పెరిగే దానికి అపోజిట్ డైరెక్షన్‌లో చేయండి.

బొప్పాయిపండుతో.. స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేయడంలో పపైన్ అనే ఎంజైమ్ బాగా పనిచేస్తుంది. ఇది వెంట్రుకల కుదుళ్ళని విచ్ఛిన్నం చేసి జుట్టు పెరుగుదలని ఆపుతుంది. కాబట్టి, బాగా పండిన బొప్పాయి పండు గుజ్జుని తీసుకుని అందులో కొద్దిగా పసుపు వేసి పేస్టులా చేయండి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు మసాజ్ చేయాలి. ఆ తర్వాత నీటితో క్లీన్ చేయాలి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# తినకుండా ఎక్సర్‌సైజ్ చేయాలా..





చాలా మంది ఉదయాన్నే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తారు. మహా అయితే నీటిని మాత్రమే తీసుకుంటారు. ఇలా చేయడం మంచిదేనా తెలుసుకోండి. వర్కౌట్ చేయడం మంచిది. కానీ, అది ఎప్పుడు చేయాలి. ఎలా చేయాలనేది తెలిసి ఉండాలి. ఉదయాన్నే ఎక్కువ మంది పరగడుపున వర్కౌట్ చేస్తారు. రాత్రి నుంచి ఏం తినకుండా దాదాపు 10 నుంచి 14గంటల తర్వాత వర్కౌట్ చేస్తారు. దీనినే ఫాస్టెడ్ వర్కౌట్ అంటారు. మరికొంతమంది బ్రేక్‌ఫాస్ట్ చేసి వర్కౌట్ చేస్తారు. ఇందులో ఏది మంచిదో తెలుసుకోండి.

ఖాళీ కడుపుతో.. ఏం తినకుండా వర్కౌట్ చేస్తే బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ, ఇది శరీరం స్పందించే తీరుపై ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా పనిచేస్తుంది.

తినకుండా వర్కౌట్.. ఏం తినకుండా వర్కౌట్ చేసినప్పుడు ఇన్సులిన్ స్థాయిలు సాధారణంగా తక్కువగా ఉంటాయి. ఇది మీ బాడీని శక్తి కోసం నిల్వ చేసి కొవ్వుని కరిగించే ప్రయత్నం చేస్తుంది. ఇది బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. కొన్ని అధ్యయనాలు వర్కౌట్స్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయని సూచిస్తున్నాయి. చాలా మంది బ్రేక్‌ఫాస్ట్ చేయడం కంటే ముందుగానే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తే తేలిగ్గా, ఈజీగా వర్కౌట్ చేయొచ్చు అని అనుకుంటారు.

శక్తి తగ్గుతుంది.. పరగడుపున వర్కౌట్ చేస్తే కొంతమందికి శక్తి తగ్గుతుంది. ఇది వర్కౌట్ సరిగ్గా చేయకుండా అడ్డుకుంటుంది. ఖాళీ కడుపుతో చేస్తే ఎక్కువ ఎఫర్ట్‌తో చేసే వర్కౌట్స్ చేయడం కుదరదు. ఇది మీరు కూడా అనుభవించే ఉంటారు. కొద్దిగా తిని.. ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం కొంతమందికి నచ్చొచ్చు. కొంతమందికి నచ్చకపోవచ్చు. అలాంటప్పుడు మీరు వర్కౌట్‌కి ముందు తేలికపాటి ఫుడ్ తినాలి. అవి నట్స్, గ్రెయిన్స్, ఏవైనా పండ్లు ఇలా తింటే పోషకాలు నిండి మీకు హెల్ప్ అవుతుంది. బరువు తగ్గాలను కుంటే.. మీరు బరువు తగ్గాలని వర్కౌట్ చేయాలనుకుంటే తక్కువ ఎఫెక్ట్‌తో ఉన్న వర్కౌట్ చేయండి. అదే విధంగా హైడ్రేటెడ్‌గా ఉండాలి. కాబట్టి, మీరు వర్కౌట్‌కి ముందు, చేసేటప్పుడు, తర్వాత నీరు తాగడం మంచిది.

వర్కౌట్ తర్వాత.. కండరాల బలానికి, గ్లైకోజెన్ నిల్వలు తిరిగి పొందేందుకు ప్రోటీన్, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉన్న పోషకాహారం తీసుకోండి. బరువు తగ్గడానికి ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం ఒక్కటే మార్గమని, ఇది మీకు ఇబ్బందిగా అనిపిస్తే హాయిగా ఏదైనా తిని వర్కౌట్ చేయడం మంచిది.

# లంగ్స్ ప్రాబ్లమ్స్ రాకుండా...







ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి. ఎలాంటి సమస్యలు వస్తాయి. వీటిని ఎలా గుర్తించాలి. ఇలాంటి పూర్తి వివరాలన్నీ డా. శ్రీనివాసన్ (వి. కన్సల్టెంట్ అండ్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్, గ్లెనెగల్స్ హెల్త్ సిటీ) ఏం చెబుతున్నారో చూద్దాం. దీని వల్ల ఊపిరితిత్తులని ముందునుంచి కాపాడుకోవచ్చు.

ఊపిరితిత్తుల పనితీరు.. ఊపిరితీసుకోకుండా బ్రతకడం చాలా కష్టం. ఊపిరి పీల్చుకోవడానికి, వదులడానికి ఊపిరితిత్తులు చాలా ముఖ్యం. అయితే, కొన్ని సమస్యలు ఊపిరితిత్తుల పనితీరుకి అడ్డుపడతాయి. అవి ఆస్తమా, టీబీ, క్షయ, అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, స్లీప్ ఆప్నియా, న్యూ మోనియా ఇన్‌ఫెక్షన్, శ్వాస ఆడకపోవడం, రెస్ట్ లేకపోవడం, అలసట వంటివి ఉంటాయి. చాలా సందర్భాల్లో ఇన్ఫెక్షన్ అనేది గాలితో వస్తుంది. గాలిని పీలుస్తారు. క్రమంగా ఊపిరితిత్తులపై ఎఫెక్ట్ పడి న్యూమోనియా వస్తుంది.

ఎప్పుడు సమస్య.. సమస్య రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ధూమపానం, కాలుష్యం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అన్ని దేశాల్లో ప్రజలను ప్రభావితం చేస్తాయి. అయితే, అవగాహన లేకపోవడం, సరైన లైఫ్‌స్టైల్ లేకపోవడం, వాయు కాలుష్యం, కెమికల్స్, సరిగ్గా లేని వాతావరణంలో ఉండడం, ధూమానం, వాయుకాలుష్యం , వాతావరణం మార్పుల కారణంగా ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయి. వీటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి.


పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి. ముఖ్యంగా ఫ్యాక్టరీస్ నుంచి వచ్చే కెమికల్స్ విషయంలో కొన్ని చట్టాలు ఉన్నా, వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలి.

ఇంట్లో ఏం చేయొచ్చు.. అదే విధంగా ఇంట్లోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అలర్జీ, దుమ్ము, శిలీంధ్రాలు పెరగకుండా చూసుకోవాలి. అందుకోసం ఇంటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలి. దోమలు లేకుండా చూసుకోవాలి. వీటికోసం కెమికల్స్ రాసిన లిక్విడ్స్ వాడాల్సిన అవసరం లేదు. నేచురల్‌గా దూరం చేయండి. వీటితో పాటు ఇంట్లోనూ మంచి స్మెల్ రావడం కోసం రకరకాల ఫ్రెషనర్స్, ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్స్ వాడతారు. ఇవి కూడా నేచురల్‌వి అయితే మంచిది.

ట్రీట్‌మెంట్.. ఈ సమస్యని ముందుగానే గుర్తించాలి. ఎక్కువ రోజులు అయితే, బాడీ మొత్తం ఈ సమస్య పాకుతుంది. అందుకే ముందు నుంచే ఈ సమస్య రాకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. పొగత్రాగడం తగ్గించాలి. పొగాకుకి దూరంగా ఉండాలి. హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయాలి. దీనికోసం వర్కౌట్ చేయాలి. బరువు తగ్గించాలి. బరువు పెరగడం స్లీప్ అప్నియా కు కారణమవుతుంది. ఏదైనా వర్కౌట్ చేయడం అలవాటు చేసుకోండి. కాలుష్యానికి దూరంగా ఉండండి ఇంట్లో అలర్జీలు, దుమ్ము, శిలీంధ్రాల అభివృద్ధిని తగ్గించండి. న్యూమోనియా వ్యాక్సినేషన్ తీసుకోండి. ప్రతి సంవత్సరం కూడా సెప్టెంబర్ నుండి డిసెంబర్ టైమ్‌లో కచ్చితంగా వ్యాక్సిన్స్ ఇస్తారు. నిపుణుల సలహాతో వీటిని తీసుకోవచ్చు. వీటి కారణంగా ఫ్యూచర్‌లో వచ్చే సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. కాబట్టి, ముందు నుంచి ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళ్తుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి.

# పడుకునే ముందు వాము నీటిని తాగితే...


వాముని చాలా మంది వంటల్లో ఎక్కువగా వాడతారు. కొంతమందికి వీటిలోని గొప్ప గుణాలు తెలుసు కాబట్టి, వీటిని అనేక సమస్యల్ని దూరం చేసేందుకు వాడతారు. వీటిని రోజువారీ మన ఆహారంలో కూడా తీసుకోవచ్చు. రాత్రి పడుకునే ముందు వాముని తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. మరి ఎలా తీసుకోవాలి, తీసుకుంటే ఏమేం లాభాలు ఉన్నాయో పూర్తి వివరాలు తెలుసుకోండి.


పంటి నొప్పి.. అదే విధంగా వాము వాటర్ పంటి నొప్పిని తగ్గిస్తుంది. ఇందుకోసం వాము పొడిని ఆలివ్ ఆయిల్ కొద్దిగా, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే పంటి నొప్పి తగ్గడమే కాకుండా నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. దీంతో పాటు నోటి పరిశుభ్రతలో కూడా హెల్ప్ చేస్తుంది.

పీరియడ్స్ నొప్పి.. అదే విధంగా వాము నీటిని తాగడం వల్ల మహిళలకి పీరియడ్స్ టైమ్‌లో వచ్చే తిమ్మిర్లు, కడుపు నొప్పి దూరమవుతుంది. పొత్తి కడుపు కూడా చాలా వరకూ తగ్గుతుంది. కాబట్టి, ఈ వాటర్‌ని తాగడం మంచిది. బరువు తగ్గడం.. ఇలా రాత్రి పడుకునే ముందు వాము నీటిని తాగడం వల్ల బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం పొడినైనా వాడొచ్చు. లేదా వాముని డైరెక్ట్‌గా తీసుకోవచ్చు. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచండి. దీనిని ఫిల్టర్ చేసి తాగాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే బరువు కూడా తగ్గుతారు.

రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి.



రాత్రి వాముని పడుకునే ముందు తీసుకోవాలి. ఇందులో ముందుగా వాముని పొడిలా చేయాలి. తర్వాత ఆ వాముని టీ స్పూన్ కంటే కాస్తా తక్కువ పరిమాణంలో గోరువెచ్చని నీటిలో కలపాలి. బాగా కలిపి ఈ నీటి రాత్రి పడుకునే ముందు తాగాలి. అవసరం అనుకుంటే కొద్దిగా బెల్లం కలిపి తీసుకోవచ్చు.



## పూర్తిస్థాయి దర్శకత్వం వహించేలే..




'సితారే జమీన్ పర్' అంటూ ప్రేక్షకుల ముందుకువచ్చి మనసులను కదిలించారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ సినిమా విజయం తర్వాత ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనకు నటన అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. అలాగే దర్శకత్వం వైపు వెళ్లకపోవడానికి గల కారణాన్ని వివరించారు. ఆమిర్‌ఖాన్ దర్శకత్వం వహించిన ఏకైక సినిమా 'తారే జమీన్ పర్'. హిట్ టాక్‌ను సొంతం చేసుకొని ఆయనకు పేరు తెచ్చిన ఆ సినిమా తర్వాత ఆయన దర్శకత్వం వహించలేదు. తాజాగా ఈ విషయంపై మాట్లాడుతూ.. 'పూర్తిగా దర్శకుడిగా మారకపోవడానికి ఏకైక కారణం నటనపై నాకున్న ఇష్టమే. ఈ పరిశ్రమలో దర్శకత్వం, నిర్మాణం రెండూ చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఒకవేళ నేను దర్శకత్వం వైపు వెళ్తే నటన బోరింగ్‌గా అనిపిస్తుంది. బోర్ కొట్టిన పనిని నేను చేయలేను. కాబట్టి నటన మానేస్తాను.

## తమ్ముడు చిత్రానికి ఎ సర్టిఫికెట్




టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు వకీల్ సాబ్ ఫేమ్ వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రాన్ని జూలై 4న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు మేకర్స్. ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్‌ను అందించింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.

## విజ్జూ..నిన్ను గర్వపడేలా చేస్తా

మైసాపై నటి రష్మిక ఆసక్తిక పోస్ట్ విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్ అంటూ కొన్నేళ్లుగా రూమర్లు వస్తున్నా వీరు మాత్రం స్పందించ ట్లేదు. ఎప్పటికప్పుడు అడ్డంగా దొరికిపోతూనే ఉన్నారు. తాజాగా రష్మిక చేసిన పోస్టు వీరిద్దరి డేటింగ్ ను కన్ఫర్మ్ చేసేలా ఉంది. రష్మిక తన మైసా సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూవీకి స్టార్ హీరోలు విషెస్ చెబుతున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ కూడా ఆమెకు కంగ్రాట్స్ చెబుతూ విషెస్ చెప్పారు. ఇది అద్భుతంగా ఉంటుంది అని ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దానికి రష్మిక విజయ్ దేవరకొండను



ఉద్దేశిస్తూ రిప్లై ఇచ్చింది. 'విజ్జూ ఈ సినిమాతో నిన్ను గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా' అంటూ లవ్ ఎమోజీతో రిప్లై ఇచ్చింది. ఆమే చేసిన ఈ పోస్టు కాస్త వైరల్ అవుతోంది. విజయ్ దేవరకొండను విజ్జూ అంటూ పిలవడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఆమె పోస్టు చూసిన వారందరికీ.. ఆమె విజయ్ ను లవ్ చేస్తోందని కన్ఫర్మ్ చేసినట్టే అంటున్నారు. విజయ్ గర్వపడేలా చేయాల్సిన అవసరం ఆమెకు ఏముంది. వీరిద్దరి మధ్య ఏదో ఉంటేనే కదా ఇలాంటి రిప్లై ఇస్తుంది అని అంటున్నారు. ఏదేమైనా రష్మిక, విజయ్ తమ రిలేషన్ ను ప్రకటించకుండా.. చేయాల్సినవన్నీ చేసేస్తున్నారు.




ప్రస్తుతం రష్మిక వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇలాంటి టైమ్ లో లేడీ ఓరియెంటెడ్ సినిమాను చేయడం అందరికీ ఆశ్చర్యంగా అనిపిస్తోంది. ఈ సినిమాలో వయోలెంటిక్ పాత్రలో రష్మిక నటిస్తున్నట్టు తెలుస్తోంది.






## హిట్ టాక్‌లో కన్నప్ప మూవీ

మంచు విష్ణు హీరోగా నటించిన కన్నప్ప సినిమా ఎట్టకేలకు నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. కొన్నిసార్లు వాయిదా పడిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి పాజిటివ్ టాక్ సంపాదించింది. సినిమా బాలేదని అనే వాళ్లు ఉన్నా సరే, ఎక్కువ శాతం మాత్రం సినిమా బాగుందని అంటున్నారు. అయితే ఈ సినిమా టీం మాత్రం ఒక ఆసక్తికరమైన పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది. నిజానికి ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ప్రేక్షకులు కూడా థియేటర్లకు వెళ్లి చూడాలనుకుంటున్నారు. చాలామంది చూస్తున్నారు. అయితే ఏకంగా మొదటి రోజే ఇండస్ట్రీ హిట్ కన్నప్ప అంటూ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఒక్క రోజులోనే ఇండస్ట్రీ హిట్ స్టేటస్ సాధించిన ఘనత ఈ సినిమాకే దక్కుతుంది అంటూ సోషల్ మీడియాలో కొందరు ట్రోల్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అప్పటివరకు ఉన్న హిట్ సినిమా రికార్డులను ఈ సినిమా తిరగరాసి అత్యధిక కలెక్షన్లు రాబడితే దాన్ని ఇండస్ట్రీ హిట్ అని అభివర్ణిస్తారు. కానీ మంచు విష్ణు సినిమా టీం ఏమని ఆలోచించిందో తెలియదు, కానీ ఏకంగా రెండవ రోజు ఇలా రికార్డు స్థాయిలో ఇండస్ట్రీ హిట్ పోస్టర్ రిలీజ్ చేయడం చర్చకు తావిస్తోంది.



## డిమాండ్ పెంచేసిన శ్రీలీల

పెళ్లి సందడిసినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన శ్రీలీల ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం పడలేదు. ఎందుకంటే ఆమెకు వరుస సినీ అవకాశాలు అలా వచ్చి పడ్డాయి. నిజానికి ఆమెకు ఎన్ని హిట్ సినిమాలు ఉన్నాయో అన్ని ఎ÷-లాప్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఆమె డిమాండ్ మాత్రం తగ్గడం లేదు, సరికదా ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఇప్పటికే ఆమె రెమ్యూనరేషన్ చాలాసార్లు పెంచింది. తాజాగా బాలీవుడ్ ఆఫర్లు వస్తున్నందున ఆమె ఇప్పుడు మరోసారి రెమ్యూనరేషన్ పెంచినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు శ్రీలీల ఏకంగా ఏడు కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా హీరోయిన్‌కి రెమ్యూనరేషన్ అంటే చాలా పెద్ద అమౌంట్ అని చెప్పాలి. అయితే బాలీవుడ్ నిర్మాతలు శ్రీలీలకు ఆ మొత్తం ఇవ్వడానికి ఏమాత్రం వెనకాడడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె రెమ్యూనరేషన్ భారీగా పెంచింది. అయితే ఆమెకు 7 కోట్లు ఇవ్వడానికి తెలుగు నిర్మాతలు ప్రస్తుతానికి సిద్ధంగా లేరు. అందుతున్న సమాచారం మేరకు ఆమె ఇప్పటివరకు రెండున్నర కోట్లు ఒక్కో తెలుగు సినిమాకి తీసుకునేది. పుష్ప సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం మూడు కోట్లు తీసుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో అవకాశాలు రావడం మొదలుపెట్టాయి కదా అని, డబ్బులు డిమాండ్ చేసి ఏకంగా ఏడు కోట్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవిధంగా అఖిల్ అక్కినేని లెనిన్ సినిమా నుంచి బయటకు వెళ్లిపోవడానికి కూడా ప్రధాన కారణం ఇదే అని అంటున్నారు.




## హరిహరవీరమల్లు ఆలస్యం.. అభిమానుల్లో అసహనం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రం పై అభిమానులు ఏ స్థాయిలో ఆశలు పెట్టుకున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆ అంచనాలకు మేకర్స్ అనుగుణంగా స్పందించకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. ఇప్పటికే చాలా కాలం క్రితమే షూటింగ్ పూర్తి అయినప్పటికీ, చిత్ర బృందం నుంచి సరైన అప్డేట్స్ లేకపోవడం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ వారం ట్రైలర్‌కు సంబంధించి అప్డేట్ వస్తుందని ప్రకటించినప్పటికీ, అది ఇప్పటివరకు విడుదల కాలేదు. వారం ముగియబోతున్నా కూడా కనీసం ఒక టీజర్, పోస్టర్, గ్లింప్స్ లాంటి ఏదైనా చిన్న హింట్ ఇవ్వకుండా, పూర్తిగా నిశ్శబ్దంగా ఉండిపోవడం వలన ఫ్యాన్స్ నిరాశకు లోనవుతు న్నారు. దీంతో చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా కూడా ప్రమోషన్ పరంగా ఏమీ చేయకపోవడాన్ని అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సినిమా రిలీజ్‌ను మళ్లీ మళ్లీ వాయిదా వేయడమే కాదు, ఇప్పుడు ట్రైలర్ అప్డేట్స్ విషయంలో కూడా అజాగ్రత్తగా వ్యవహరించడం అభిమానులకు నిజమైన 'వర్స్ట్ ఎక్స్‌పీరియన్స్'గా మారుతోంది. ఇప్పటికే సినిమా ఎన్నోసారి వాయిదా పడింది. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేసినప్పటికీ సినిమా విడుదలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం, దానికి తోడు తాజా ట్రైలర్ అప్డేట్ విషయంలోనూ స్పష్టత లేకుండా మేకర్స్ వ్యవహరించడం వల్ల ఫ్యాన్స్ ఆగ్రహంగా ఉన్నారు. మొత్తంగా చూస్తే, 'హరిహర వీరమల్లు'పై ఉన్న హైప్‌ను సద్వినియోగం చేసుకోవడంలో చిత్రబృందం పూర్తిగా విఫలమైందని చెప్పాలి. ఎంత భారీ బ్జడెట్, స్టార్ కాస్ట్ ఉన్నా.. ఇలా అప్డేట్‌లు లేకుండా డిజప్పాయింట్ చేయడం అభిమానులకు నిజంగా బాధ కలిగించే విషయం.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,